నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 08 జూన్ 2023

ఎల్కేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అన్న ప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు అంగన్‌వాడీ టీచర్ సునీత తెలిపారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ మల్లక్క పాల్గొని పిల్లలకు అన్న ప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు అంగన్‌వాడీ విద్యార్థులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-గణపురం

ద్విచక్ర వాహనానికి అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో రాస మల్ల తిరుపతి (41)కి తీవ్ర గాయాలు కాగా ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట గ్రామానికి చెందిన తిరుపతి చేల్పూర్ గ్రామంలో ఒక శుభ కార్యానికి హాజరయ్యాడు. హెూటల్లో టీ తాగి వెళ్తుండగా భూపాలపల్లి నుండి పరకాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో తిరుపతికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో వరంగల్ కు తరలించారు.

ములుగు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్
రూ.133 కోట్లతో వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపన
రూ.120 కోట్ల విలువైన సబ్సిడీ పథకాలు, ఆస్తులు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

రాజకీయాలకతీతంగా ములుగు అభివద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. బుధవారం ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసి, రామప్ప కట్ట వద్ద ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవ వేడుకలలో హెూంశాఖ మంత్రి మహముద్ అలీ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ములుగు జిల్లాలో రూ.65 కోట్లతో నిర్మించే సమీకత కలెక్టరేట్ భవనానికి, రూ.38కోట్ల50లక్షలతో నిర్మించే జిల్లా పోలీస్ కార్యాలయానికి, రూ.10కోట్ల40లక్షలతో నిర్మించే ప్రభుత్వ కార్యాలయ భవనాలకు, రూ.కోటి25లక్షలతో నిర్మించే బస్‌స్టాండ్‌కు, రూ.50లక్షలతో సేవాలాల్ భవన నిర్మాణానికి, రూ.30లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనానికి, రూ.కోటితో వైకుంఠధామం నిర్మాణానికి, రూ.15 లక్షలతో సమాచార పౌర సంబంధాలశాఖ సమావేశ మందిర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.12కోట్ల50లక్షలతో ములుగు జిల్లాలో నిర్మించిన 5 మాడ్రన్ పోలీస్ స్టేషన్లను, రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలో మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంటే, కొంతమందికి మింగుడు పడటం లేదని అన్నారు. ఉత్సవాలు ఎందుకు నిర్వహించాలనే వితండవాదం చేసే వారు ఛత్తీస్గఢ్ లో ప్రభుత్వంలో ఉందని, అక్కడ ఎకరానికి 12 క్వింటాళ్లు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, రైతులకు ఉచిత విద్యుత్తు, పంట పెట్టుబడి సహాయం, ఇంటింటికి తాగునీరు సరఫరా ఉన్నాయా అని ప్రశ్నించారు. గతంలో 60 సంవత్సరాల ప్రజల చిరకాల ఆకాంక్ష 3146 గిరిజన తండాలు గూడాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అయినప్పటికీ రాజకీయాలకతీతంగా ములుగును ప్రత్యేక జిల్లా కేంద్రంగా, మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి రూ.133 కోట్ల అభివద్ధి కార్యక్రమాల చేపడుతున్నామని అన్నారు.





ములుగు జిల్లాలో దళితులు, గిరిజనులకు, యాదవులకు , నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు అందాయన్నారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 17వేల ఎకరాల పోడు పట్టాలను పంపిణీకి సిద్ధం చేశామని అన్నారు. గతంలో ఏజెన్సీ ప్రాంతాలలో మంచం పట్టిన మన్యం అనే వార్తలు వచ్చేవని, సర్కారు దవాఖానాల్లో వసతులు వైద్యులు ఉండేవి కాదని, నేడు జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేసుకున్నామని, జిల్లాలో వైద్య కళాశాల సైతం మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 34 నుంచి 80 శాతానికి పెరిగిందని అన్నారు. రైతుబంధు , రైతు బీమా, ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్లు , కంటి వెలుగు కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేశామన్నారు. హెల్త్ ప్రొఫైల్ రూపొందించే పైలట్ ప్రాజెక్టులో రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాజకీయాలకతీతంగా వెనుకబడిన ములుగు జిల్లాల సైతం ఎంపిక చేసి లక్ష అరవై రెండు వేల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మల్లంపల్లి మండల కేంద్రం ఏర్పాటుకు ఉన్న డిమాండ్ కు సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలో మాత్రమే ములుగు అభివద్ధి జరిగిందని, ప్రతి తండాకు పైప్లైన్ ద్వారా ఇంటింటికి నల్ల అందిస్తున్నామని, 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా రైతులకు చేస్తున్నామని తెలిపారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో 100 కోట్లతో రోడ్ల అభివద్ధి పనులు చేపట్టామని, సమ్మక్క సారలమ్మ జాతర్లను రాష్ట్ర పండుగగా గుర్తించి, 4 సార్లు నాలుగు సార్లు జరిగిన జాతరకు 400 కోట్లు ఖర్చు చేసి ఘనంగా నిర్వహించామని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం 334 ఎకరాల భూబదలాయింపు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు చేయడం లేదని, సమ్మక్క జాతరను జాతీయ పండుగ చేయాలనే డిమాండ్ సైతం పక్కకు పెట్టిందని పేర్కొన్నారు. అనంతరం రామప్ప దేవాలయంలోని శిల్ప సంపదను పరిశీలించిన మంత్రి కేటీఆర్ రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవ వేడుకలలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, శాసనమండలి సభ్యులు, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వాటర్ కమిషన్ చైర్మన్ వి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ జగదీష్, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, దనసరి అనసూయ సీతక్క, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య, గౌష్ ఆలం, ఎస్పీ, బడే నాగజ్యోతి, వైస్ చైర్ పర్సన్, జిల్లా పరిషత్,వి. ప్రకాష్ రావు, చైర్మన్, తెలంగాణ నీటి వనరుల అభివద్ధి సంస్థ, టీఎస్ రెడ్డికో చైర్మన్ వై సతీష్ రెడ్డి, చైర్మన్, వాసుదేవా రెడ్డి, చైర్మన్, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ, పోరిక గోవింద నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ,గండ్రకోట శ్రీదేవి ఎంపీపీ, సకినాల భవాని జడ్పిటిసి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెండ్లీ పోలిసింగ్ ద్వారానే గుర్తింపు

రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ- ములుగు

ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారానే దేశంలో మంచి పేరు తెచ్చుకుంది తెలంగాణ పోలీస్ అని రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ అన్నారు. ములుగు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హెూమ్ మంత్రి మహమూద్ అలీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తో కలసి బుధవారం ప్రారంభించారు. ముందుగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ నూతన పోలీస్ స్టేషన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించడం జరిగిందని అన్నారు. ఆధునిక సదుపాయాలతో నూతన పోలీస్ స్టేషన్‌లు నిర్మించడం జరిగిందని తెలిపారు. హెూం మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు యంత్రాంగం ముందంజలో ఉందని, వత్తి నైపుణ్యంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని తెలిపారు. ములుగు జిల్లా నక్సల్ ప్రభావిత ప్రాంతంగా ఉన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్తమమైన పరిపాలన అందిస్తున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలంను రాష్ట్ర డిజిపి అభినందించారు. ములుగు పోలిస్ చేసిన సంక్షేమ కార్యక్రమాలను సాధించిన విజయాలను మంత్రి కేటీఆర్ అభినందించారు. భవిష్యత్ తరాలకు ములుగు జిల్లాను సురక్షితంగా మార్చడానికి పోలీసులు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ ఎంపీ కవిత, ఎమ్ఎల్సి పల్లా రాజేశ్వరరెడ్డి, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్,ఎమ్మెల్యే సీతక్క, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, సిఐ ములుగు మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ ములుగు పవన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులను ఖండించండి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మంత్రి కేటీఆర్ ములుగు పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్టులు ఖండించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా పోలిస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ములుగు పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) నాయకుల ఇండ్లకు అర్ధరాత్రి పోలీసులు వెళ్లి అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. ములుగు జిల్లాలోని ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలని సూచించారు. జిల్లా రైతులకు గోదావరి జలాలు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ఏకైక ఫ్యాక్టరీ బిల్ట్ మూసివేసి ఐదు సంవత్సరాలైనా ఫ్యాక్టరీని తిరిగి నడిపి కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలమైందని అన్నారు. ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్టు వ్యవహరిస్తోందని అన్నారు. జిల్లా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలన్నారు. ప్రశ్నించే నాయకులను అరెస్టు చేసి ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. భవిష్యత్తులో పార్టీ జిల్లా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్ ఉన్నారు.



రుద్రారం ఊర చెరువు గండికి మరమ్మతులు చేపట్టాలి

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత వర్షాకాలంలో అధిక అకాల వర్షాలు కురవడంతో మండలంలోని రుద్రారం గ్రామంలోని ఉర చెరువుకు పడ్డ భారీ గండిని ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేసి వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూడ్చాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశించారు. వర్షాకాలం సీజన్ వస్తున్న నేపథ్యంలో చెరువు గండికి నిర్మాణ పనులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కొయ్యుర్‌లో బుధవారం కలిసి ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అధిక వర్షాలు ద్వారా గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దశాబ్ది సంబరాల కోసం కోట్లు ఖర్చులు చేయడం, ఆర్భాటం చేయడం తప్పా రైతులకు జీవనాదరమైన చేరువులకు పడిన గండ్లపై పట్టింపు లేదన్నారు. చెరువులకు గండ్లు పడటం ద్వారా రాబోయో వర్షాకాలంలో నీరు నిలువక రైతులకు పంటలకు నిరులేక ఇబ్బందులు తప్పవన్నారు. చెరువుల్లో నీరు లేకుండా సంబరాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా భారీ వర్షాలకు గండ్లు పడిన చెరువులకు పూడ్చాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం, ఉన్నతాధికారులు దష్టికి తీసుకుపోయి చెరువుకు మరమ్మతులు చేపట్టేలా చూస్తామని రైతులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి,మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ గట్టయ్య, రైతులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం కాజీపేట చౌరస్తాలో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. బొట్ల చక్రపాణి హాజరై మాట్లాడుతూ రెజ్లర్లకు కేంద్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ 15 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద పోరాటం నిర్వహిస్తున్నారన్నారు. మే 28న ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ముందు నిరసనకు వెళ్తుండగా అడ్డుకోవడమే కాకుండా రెజర్లను ఈడ్చుకుంటూ వెళ్లి బలవంతంగా అరెస్టులు చేసి కేసులు బనాయించారని అన్నారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాలను తొలగించారన్నారు. ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు అనుమతినివ్వకుండా నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదన్నారు. రెజ్లర్లు పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారనీ, ఈ నేపథ్యంలో బిజెపి ఎంపీ ని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. మండల నాయకులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్, రాజయ్య, రామస్వామి, రవి, సమ్మక్క , సరస్వతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వ దిష్టిమ్మ దహనం

హన్మకొండ : కేంద్ర బీజేపీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులను నిరసిస్తూ సిఐటియు హనుమకొండ వెస్ట్ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ స్టాచ్యూ వద్ద బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, రాస్తారోకో నిర్వహించారు. కాసు మాధవి హాజరై మాట్లాడారు. బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి, వెంటనే అరెస్టు చేయాలనిడిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద పోరాడుతున్న మహిళా రెజ్లర్ల పోరాటానికి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీఎంపీని వెంటనే అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. జూన్ 13న జిల్లా కేంద్రాలలో ఉద్యమిస్తామని అన్నారు. వల్లెపు రాజు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి వీరన్న, బిల్డింగ్ రంగం జిల్లా అధ్యక్షుడు, కోశాధికారి బానోతు వెంకన్న, రాసి మల్ల వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు కూస రాజేష్, ఆటో యూనియన్ కార్యదర్శి ఇమ్మడి సుధాకర్, చెట్లపల్లి లక్ష్మి, జగన్, రమేష్,మంజుల, ఉమా, శ్రీలత స్వప్న తదితరులు పాల్గొన్నారు.



కాళోజీ సెంటర్‌లో ధర్నా

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బీజేపజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సిలంగ్‌ను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్ట కాళోజి సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే మహిళల పట్ల హింసను అత్యాచారాలను హత్యలను ప్రేరేపిస్తుందని విమర్శించారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలబడుతుందని వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి మహిళా మంత్రులు మహిళా రెజ్లర్ల మీద జరిగిన లైంగిక వేధింపులపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. హన్మకొండ ఈస్ట్ ఏరియా కన్వీనర్ ఆలకుంట్ల యాకయ్య ఏ సుధాకర్, జడ రమేష్, వి రవీందర్, ఓర్సు నవ్య, పి తిరుపతి, పి స్రవంతి, ఎస్ శారద, జై గణేష్, జి సైదులు, ఎస్ మనోహర్ పాల్గొన్నారు.



బీజేపీ ఎంపీని భర్తరఫ్ చేయాలి

మట్టేవాడ : భారత మహిళ రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను బర్తరఫ్ చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి గణేపాక ఓదెలు అధ్యక్షతన బుధవారం నాయుడు పంపు జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో రెజ్లర్లు చాలా కాలంగా ధర్నాలు చేస్తున్నా ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. కేంద్ర క్రీడా మంత్రి అనురాగ్‌ఠాకూర్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని, విచారణ కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేదని అన్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయా డిమాండ్ చేసారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కూన రాధికా, రంగశాయపేట ఏరియా కమిటీ కో కన్వీనర్స్ గజ్జ చందు, శాగంటి ప్రభాకర్, గోళ్లేనా సంపత్, సింగారపు ప్రకాష్, విజయ్, కమిటీ సభ్యులు సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఇసెంపెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



లైంగింక దాడులను ఖండించండి

మహబూబాబాద్ : మహిళ రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక దాడులకు పాల్పడడాన్ని ఖండించాలని, అతన్ని వెంటనే ఆరెస్టు చేయాలని మహబుబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో పిఓడబ్ల్యు, పివైఎల్, ఐఎఫ్టియు, పిడిఎస్యు, ఐకెఎంఎస్, తదితర సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంక చేపట్టారు. పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి బొమ్మన బోయిన అనుసూర్య ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగన్న మాట్లాడారు. పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కొలిపాక ఐలయ్య, బాదావత్ రాంబాబు, లూనావత్ లోకేష్, పిఓడబ్ల్యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మంద పద్మ, ఎండి కవిత, అల్లి ఏకాంబరం, అనిత, జయమ్మ, పాల్గొన్నారు.



కేసముద్రం రూరల్ : సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో కేసముద్రం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్‌లో బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ శరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ భారతదేశానికి గోల్డ్ మోడల్స్ తీసుకొచ్చి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిచెప్పిన మహిళ రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మిక సంఘం, నాయకులు ఎండి అఫ్జల్, చింతల కుమార్ , శ్రీను , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీళ్లందించిన ఘనత కేసీఆర్‌ది

దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో ప్రతి ఎకరానికి నీళ్ల అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్‌లో సాగునీటి దినోత్సవం జరిగింది. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిహాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీరుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి గుంటకు నీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించుకుని పనిచేశారని అన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని పంటలు సమద్ధిగా పండాయని అన్నారు. ద కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సాగునీరుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ చెరువులు



కుంటలు కెనాళ్ల ద్వారా వాటర్ మేనేజ్మెంట్ సిస్టంను పక్కాగా అమలు చేసి గ్రౌండ్ వాటర్ పెంచామన్నారు. గ్రామాల్లో సాగునీరు సమద్ధిగా ఉండడంతో ఇతర రాష్ట్రా లకు ఇతర జిల్లాలకు వలస పోయిన వారు మళ్లీ గ్రామాల్లోకి వచ్చి వ్యవసాయం సాగునీరు ఆధారిత రంగాలలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగునీరు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగిలాల్ డీఈ రవి, రైతు బందు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జడ్పిటిసి, ఎంపిటీసీలు,ఎంపీపీలు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణకు వరప్రదాయనిగా కాలేశ్వరం ప్రాజెక్టు నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలం అంబాపూర్ భీమ్ ఘన్పూర్ చెరువు వద్ద ఏర్పాటుచేసిన నీటిపారుదల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేవలం మూడు సంవత్సరాల్లోనే ప్రపంచం గర్వించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి అపర భగీరధునిగా కేసీఆర్ నిలిచాడని అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను మరమ్మత్తులు పునరుద్ధరణ చేసి చెరువులను నీటితో నింపి జలకలను సంతరించుకునే విధంగా వాటికి పూర్వ వైభవం తెచ్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు.మిషన్ కాకతీయ ద్వారా



గ్రౌండ్ వాటర్ శాతం పెరిగిందని దాంతో ప్రజలకు రైతులకు వ్యవసాయ రంగానికి నీటి కొదవ లేకుండా రైతు కష్టాలను తీర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ, రూరల్ అధ్యక్షులు కటకం జనార్ధన్, పిస్ రెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

టూరిజం గైడ్స్‌ను రెగ్యులర్ చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-వెంకటాపూర్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాలయాల్లో గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న టూరిజం గైడ్స్‌కు వేతనాలతో పాటు రెగ్యులర్ చేయాలని రామప్పను సందర్శించిన కేటీఆర్ కు టూరిజం గైడ్స్ వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందిం చిన మంత్రి వారి హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో టూరిజం గైడ్స్ గోరింటాకు విజయ్‌కుమార్ వెంకటేష్, రవి యాదవ్ కుమార్, యుగంధర్ ఉన్నారు .



సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పనిసరి : ఎస్సై అరుణ్

నవతెలంగాణ-పలిమెల

సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అరుణ్ అన్నారు. ఫైబర్ జాగ్రుత్ దివస్‌ని పురస్కరించుకొని బుధవారం పలిమెలలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఫేక్ కాల్స్‌కు ఎవరూ స్పందించొద్దని, వ్యక్తిగత పాస్వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరం బారిన పడితే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలని సూచించడం జరిగింది. హనీ ట్రాప్‌ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ఇటీవల మొబైల్ ఫోన్స్ మిస్సింగ్ కేసులు పెరిగిపోవడంతో సీఈఐఆర్ పోర్టల్ పై వారికి అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.





మన ఊరు చెరువుల పండుగ ఏర్పాట్లను ఇరిగేషన్ డీఈ గంగాధర్ పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ఎర్ర చెరువు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు-మన ఊరు చెరువుల పండుగ ఏర్పాట్లను బుధవారంఇరిగేషన్ డిఈ గంగాధర్ పరిశీలించారు. జూన్ 8న పండుగ వాతావరణం తలపించే విధంగా చెరువు ప్రాంగణంలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పండుగలు, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ, బోనాలను ప్రదర్శించేలా, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువుల మీద ఆధారపడి జీవనవృత్తిని కొనసాగించే మత్యకారులు ఊరేగింపులో పాల్గొనేలా చూడాలని అన్నారు. జూన్ 8 గురువారం సాయంత్రం 6గంటలకు ఎర్ర చెరువు ప్రాంగణంలో జరిగే ఈ ఉత్సవానికి గ్రామ ప్రజలు,మహిళలు బతుకమ్మలతో తరలి రావాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ ఉత్సవంలో ఎంపిక చేయబడిన మా ఊరి ఉత్తమ బతుకమ్మకు రూ.5000, బతుకమ్మ ఆట-పాటకు రూ.5000 ప్రోత్సహక బహుమతిగా పారితోషికం అందజేస్తామనిఅన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,భారాస మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, సీనియర్ మండల నాయకులు పొలంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మన ఊరు చెరువుల పండుగ : సర్పంచ్

నేడు సాయంత్రం 6గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎర్ర చెరువు వద్ద మన ఊరు చెరువుల పండుగ నిర్వహిస్తామని, బోనం, బతుకమ్మలతో మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని సర్పంచ్ శ్రీపతి బాబు ప్రకటనలో కోరారు.

అలాగే సూరారం గ్రామపంచాయతీ పరిధిలో సూరారం ఊర చెరువు వద్ద మన ఊరు చెరువుల పండుగ నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ నాగులలక్ష్మిరెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు తో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ రావల్లి కోట ఎనకపల్లి బెగుళూరు అంబటి పెల్లి గ్రామ పంచాయితీల నుండి మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, కార్యదర్శి అంజలి, వార్డ్ మెంబర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-బచ్చన్నపేట

చెరువుల గట్ల పై నిర్వహించే చెరువుల పండుగకు ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో చెరువులపై ఏర్పాట్లు చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గానుకేవలం 10 గ్రామాల్లో మాత్రమే చెరువుల పండుగలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీళ్ల సమద్ధిగా ఉన్న చెరువుల వద్ద ముందుగా మైసమ్మకు బోనాలు చేసి చెల్లించే విధంగా చూస్తున్నామన్నారు. అలాగే నీటికి జల పూజలు చేసే విధంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. అనంతరం సామూహిక భోజనాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం

పాల్గొన్న ఎంపీపీ, జెడ్పిటిసి, సీడీపీఓ

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలో భాగంగా మండలం కేంద్రంలోని రామాలయం ఆవరణలో బుధవారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండు సంవత్సరాలు దాటిన పిల్లలని అంగన్వాడి సెంటర్‌కు పంపించాలని, రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు సిలబస్ ప్రకారం విద్యను అందిస్తామని అన్నారు. మేరీ లైఫ్ లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీపీ రాణి భాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, సూపర్వైజర్ నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్లు సత్యవాణి సుజాత, నాగలత, శోభారాణి, సునీత, ఫర్జానా, సూరారం గ్రామంలో సర్పంచ్ ఏం నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్‌రెడ్డి, అంగన్వాడి టీచర్లు శోభ సంతోషి చంద్రిక శాంతా, అంజలిరాపల్లి కోట గ్రామంలో సర్పంచ్ రాజక్క, ఉపసర్పంచ్ శ్రీశైలం అంగన్వాడి టీచర్ శ్రీదేవి, పలుగుల గ్రామంలో మానం లక్ష్మయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, మచ్చ శైలజ కిషోర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ అన్నారు. బుదవారం మండలంలోని రాజుపేట కాంప్లెక్స్ పరిధి గ్రామాలైన రాజుపేట, దేవనగరం, కత్తి గూడెం, అకినేపల్లి మల్లారం, అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలను కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ సిఆర్పీ విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయులు కష్టమూర్తి, నర్సింగరావు, సుమలత, ప్రవళిక పాల్గొన్నారు.

ఉత్తమ అధికారికి సన్మానం

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంబరాల సందర్భంగా భూపాలపల్లి ఏరి యాలో ఉత్తమ ఆఫీసర్ అవార్డు అందుకున్న మోహన్ రెడ్డి ఇంజనీర్‌ను బుధవారం కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు గని కార్మికులు సూపర్వైజర్లు అధికారులు ఘనంగా సన్మానించారు.



అంతుచిక్కని వ్యాధితో ... 5 రోజుల్లో 40 మేకలు మృత్యువాత

అయోమయంలో పెంపకం దారు

నవతెలంగాణ-వెంకటాపురం

ఉదయం మంచిగానే తిరుగుతున్న మేకలు సాయంత్రా నికల్లా మృతి చెందుతున్నాయి. గత 5 రోజుల్లోనే 40 మేకలు కళ్ల ముందే మృతి చెందడంతో పెంపకందారులు లబోదిబోమంటున్నారు. మేకలకు సోకినవ్యాధి కనిపెట్టి కాపాడాలని పశువైద్యులను వేడుకుంటున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన ఎస్ రమేష్ రచపల్లి పంచాయితీలో కొన్ని సంవత్సరాలుగా మేకలను పెంచుకొంటున్నాడు. గత 5 రోజులు గా మూగజీవాలకు వింత వ్యాధి సోకి మృతి చెందుతున్నాయి. ఉదయం ఆరోగ్యంగా మేతకు వెళ్లిన మూగజీవాలు సాయంత్రం మొకం వాలిపోయి కనిపిస్తున్నాయి. మొదటి రోజు కొన్నే మేకలు చనిపోవడంతో స్థానిక పశువుల వైద్యులను సంప్రదించగా పశువైద్యశాలలో ఎటువంటి మందులు అందుబాటులో లేవని చెప్పారు. దాంతో భద్రచలం నుంచి ప్రయివేట్ మందుల దుకాణాల్లో మందులు తెప్పించి వాడిన ఫలితం లేదని బాధితుడు తెలిపారు.గత 5 రోజుల్లో 40 మేకలు మత్యువాత పడినట్లు వివరించారు. బుధవారం సంచార పశువైద్యాధికారిణికి విషయం తెలిపారు. ఆసుపత్రిలో మందులు అందుబాటులో లేవని తెలపడంతో ఏటూరునాగారంలో ప్రయివేట్ మందుల దుకాణంలో మందులు తెచ్చి వాడిఆన మేకలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయం పై పశువైద్యాధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదని వాపోయాడు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మేకలకు సోకిన వ్యాధిని గుర్తించి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



కేటీపీపీలో దొంగతనంపై విజిలెన్స్ చీఫ్ విచారణ

కేసు నమోదు...

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 80 లక్షల రూపాయల విలువచేసే పరికరాలు దొంగతనం జరగడంపై బుధవారం సాయంత్రం జెన్కో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ముత్యంరెడ్డి థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. కాకతీయ థరల్ విద్యుత్ కేంద్రంలో భారీ ఎత్తున దొంగతనం జరగడంపై సీరియస్‌గా తీసుకున్న ప్రభాకర్‌రావు జన్కో విజిలెన్స్ చీఫ్‌పై ప్రత్యేకంగా విచారణ చేపట్టేందుకు నియమించినట్లు తెలిసింది. వచ్చినవారు రెండు రోజులపాటు ఇక్కడే మఖం వేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టనున్నారు. కాగా కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఈనెల 3న స్టోర్ రూమ్‌లో మెటీరియల్ రూ.82,32,900 విలువగల సామాగ్రి పోయినందుకు కేటీపీపి అధికారి కొండ రాజకుమార్ బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.



తెలంగాణ దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతోపాటు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని పటేల్ గూడెం, నవాబుపేట, వడ్డిచర్ల, కొత్తపల్లి, వనపర్తి, నేలపోగుల, చీటూరు, కిష్టగూడెం , గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భవా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రతిష్టాపకంగా మొదలు పెట్టిన ప్రగతి నివేదన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించేందుకు సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తానన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో పాటు కార్యక్రమాలు చేపట్టారన్నారు గ్రామాలలో వాడవాడ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ, జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచులు దేవేంద్ర, జయ స్రవంతి కృష్ణ శ్రీధర్, గణపతి, మల్లేశం భవాని, ఎంపిటిసిలు సిద్దులు మంగమ్మ రాజిరెడ్డి, నరసయ్య, సోమలక్ష్మి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి శ్రీహరి, విష్ణు, రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



జిల్లా జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు అందించాలి

జిల్లా కలెక్టర్‌కు మంత్రి కేటీఆర్ ఆదేశం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా జర్నలిస్టులందరికీ దశాబ్ది ఉత్సవాల్లోనే ఇంటి స్థలాలు అందించాలని ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యను ఆదేశించారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ ను ములుగు జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇప్పించాలని మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా జర్నలిస్టు సంఘాల నేతలు పిట్టల మధుసూదన్, ఎండి షఫీ అహ్మద్ ల ఆధ్వర్యంలో బుదవారం మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం అందించారు. స్పందించిన మంత్రి కేటీఆర్ ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే జిల్లా కేంద్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తెలియజేస్తూ మీ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు అందించాలని కేటీఆర్ కోరారు. దశాబ్ది ఉత్సవాల్లోనే జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తామన్న మంత్రి కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు ములుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గండ్ర కోట విష్ణు, జంగిలి కోటేశ్వరరావు, గాదం దేవేందర్,బి శ్రీధర్ రావు, దూడబోయిన రాకేష్, చుంచు రవి, తిరుమల్ రెడ్డి, సతీష్, రామ్మూర్తి, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పెసా గ్రామసభను అనుమతించం

రమణక్కపేట గిరిజనేతరులు

నవతెలంగాణ-మంగపేట

95శాతం గిరిజనేతరులున్న రమణక్కపేటలో అధికారులు పెసా గ్రామసభ పెట్టి ఇసుక రీచ్ లను అనుమతించడాన్ని చేస్తున్న ప్రయత్నాలను తాము ఒప్పుకునేదిలేదని గ్రామస్తులు అన్నారు. బుదవారం గ్రామంలో ఏర్పాటు చేసిన గిరిజనేతరుల సమావేశంలో మంచర్ల మురళీకష్ణ, బట్ట చందర్‌రావు, గుమ్మల కోటేశ్వరరావు, ఇందారపు లక్ష్మణరావు, గుమ్మల మల్లికార్జునరావు, గుమ్మల నారాయణ, మంచర్ల కన్నయ్య, గుమ్మల నర్సింహరావు, బట్ట చందర్‌రావు, ఇందారపు ప్రతాప్, రావుల కేశవరావు, మంచర్ల సూర్యనారాయణ, మంచర్ల తిరుపతి, బట్ట యుగంధర్, మంచాల నరేందర్, బట్ట రామారావు, ఇందారపు చిరంజీవి, మంచర్ల మహేష్, మాచర్ల గోపాల్ తదితరులు మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం 50 శాతం ఎస్టీలు ఉన్న గ్రామాల్లో పీసా గ్రామ సభలు పెట్టాలని ఉన్నప్పటికీ రమణక్కపేటలో కనీసం 4 శాతం ఎస్టీలు లేని గిరిజనేతర గ్రామంలో గిరిజనుల వత్తిడి మేరకు మండల అధికారులు పెసా గ్రామసభ పెట్టాలని చూడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 25 గ్రామపంచాయతీల పరిధి రెవెన్యూ గ్రామాల్లోని గోదావరి తీరం గ్రామాల్లో ఎస్టీలు 50 శాతం లేని గ్రామాలు ఉన్నాయని, అలాంటి గ్రామాల్లో అధికారులు ఇసుక కాంట్రాక్టర్లు ఇచ్చే లంచాలకు ఆశపడి కొందరు గిరిజనుల లబ్ది కోసం మండలంలో గిరిజన, గిరిజనేత సమస్య కోర్టులో ఉండగా గ్రామాల్లో పెసా సభలు పెట్టి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం సరైందికాదని అధికారులు తమ పనీతీరు మార్చుకోవాలని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మండల అధికారులు పెసా సభల పేరుతో గిరిజనేతరుల హక్కులను కాలరాస్తున్నారని, అమలులో లేని చట్టాల పేరుతో పీసా గ్రామసభలు పెట్టి ఇసుక కాంట్రాక్టర్ల కొమ్ముకాయడం సరైంది కాదన్నారు. మండలంలో 18 సంవత్సరాలుగా గిరిజన, గిరిజనేతర సమస్య కోర్టులో ఉందని ఎలాంటి తీర్పులు రాకుండా అధికారులు మండలంలోని గిరి జనేతరులైన ఎస్సీ, బీసీ, మైనార్టీలు, ఇతర కులాల ప్రజలను భయాందోళనకు గురిచేయడం క్షమించరానిదన్నారు. ఈ విషయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్పందించాలని జరుగుతున్న అన్యాయాన్ని నిలదీయలేని అన్నారు. రాజకీయ నాయకులు తమకు అవసరం లేదని మండలం ఆ పార్టీల నాయకులకు వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇసుక ర్యాంపుల కారణంగా రమణక్కపేట గ్రామంలోని రైతుల పంట పొలాలు నష్టపోతాయని గ్రామంలో పెసా గ్రామసభను ఎట్టి పరిస్థితిలో అనుమతించమని నినదించారు. ఈ విషయంలో గ్రామస్తులు చావో రేవో తేల్చుకు నేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జిల్లా పంచాయతీ అధికారులను వేడుకున్నారు.





తూకంలో మోసంపై ఫిర్యాదు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో డిసిఎంఎస్ సెంటర్ నిర్వాహకులు తూకంలో రెండున్నర కిలోల దాకా మోసం చేశారని ఆరోపిస్తూ కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావుకు రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం సివిల్ సప్లై ఆఫీసర్ డిఎం రాఘవేంద్ర ఆధ్వర్యంలో విచారణ జరిపి మోసం చేసిన డీసీఎంఎస్ సెంటర్ లైసెన్స్ రద్దు చేస్తూ తరువాత మిగిలిన వడ్లు స్థానిక సెంటర్ వారికి ఇస్తూ బాద్యుల వారి మీద చట్ట పరమైన చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారుఉ. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ అధికారులు, తూనికలు కొలతలు అధికారులు, ఎంపీటీసీ మాజీ ఎంపీపీ రైతులు పాల్గొన్నారు.



తాడిచెర్లలో ఆగని మంటలు... !

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల .గ్రామానికి చెందిన మందపెల్లి పోచయ్య ఇంట్లో ఆకస్మాత్తుగా మంటలు యథేచ్చగా కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారుల దష్టికి పోచయ్య కుటుంబ సభ్యులతోపాటు పలువురు గ్రామస్తులు ఇప్పటిఏ తీసుకెళ్లిన అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించలేదు. నాలుగైదు రోజులుగా అనుమానస్పదంగా మంటలు చెలరేగుతున్నాయి. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. గత గురువారం నుంచి మంగళవారం వరకు ప్రతిరోజు ఉదయం 8గంటల ప్రాతంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగుతూ ఇంట్లో వస్తువులు రోజుకోకటి కాలిపోతున్నాయని, ఈ వింత ఘటన మిస్టరీగా మారిందని పోచయ్యతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చెప్పారు. ఇప్పటికే ఇంట్లో బెడ్‌పై ఉన్న పక్క బట్టలు, పరుపులు,ఇంటి ముందు ఉన్న ఎండు గడ్డి,ఒక బస్తాలో ఉన్న కొబ్బరి పిసు, రోజుకో వస్తువు అకస్మాత్తుగా మంటలు చెలరేగి కాలిపోవడంతో వింతను చూడడానికి గ్రామస్తులు వందలాదిమంది తరలివస్తున్నారు. బుధవారం మళ్ళీ ఉదయం 8గంటల నుంచి 9గంటల లోపు, మధ్యాహ్నం 12గంటల నుంచి 1.30గంటల లోపు అకస్మాత్తుగా మంటలు చెలరేగి రగ్గు, చెద్దర్లు కాలిపోయాయని చూసిన ప్రజలు చెబుతున్నారు.



గో సంరక్షణతో వ్యవసాయానికి మనుగడ

గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-జఫర్‌గడ్

గోవుల సంరక్షణతో రానున్న కాలంలో వ్యవసాయానికి మనుగడ ఉంటుందని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహేష్ అగర్వాల్ పేర్కొన్నారు. మండలంలోని మగ్దుం తండ గ్రామంలో ఆంజనేయులు గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం 5 ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గో రక్షకులకు ఎమ్మెల్సీగా నియమించాలన్నారు. రాష్ట్రంలో పశుగ్రాసం నీటి కొరత తీవ్రంగా ఉన్నదని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆఫీస్ సూపరింటెండెంట్ దుర్గం రోజా, తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడి పెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ. కొద్ది రోజుల్లో బక్రీదు ఉందని, పశు సంపదను అక్రమంగా కబేళాలకు తరలించి పశు సంపదను అంతమొందిస్తున్నారన్నారు. ఎవరైనా పశువులను కబేళాలకు తరలించినట్లు తెలిస్తే గోశాల ఫెడరేషన్‌కు సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు ఉక్ల, గ్రామసర్పచ్ లక్ష్మీ స్వామీ నాయక్, సంస్థ ప్రతినిధులు గణేష్ నాయక్, దేవా రైతులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-జనగామ

జనగామ మండలం ఎర్రగొల్లపహడ్ గ్రామంలో బుధవారం సీపీఐఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి మండల కార్యదర్శి బోడ నరేందర్ శంకుస్థాపన చేశారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. ఇండ్లు లేని పేదలకు రూ.5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్కటి కూడా కట్టించలేదన్నారు. రూ.3లక్షలు ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం నియోజకవర్గానికి 1200 ఇండ్లు మాత్రమే ఇస్తామనడం సరికాదని, అవి ఎటూ సరిపోవు అన్నారు. ఇంటి స్థలం లేని పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని అన్నారు. గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టించివ్వకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి గుండెల్లి రాజు, నాయకులు, సర్పంచ్ వంగాల రేణుక శంకర్, మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం, బైరగోని మల్లేశం, కాడబోయిన సిద్ధులు, పాల మాకుల కనకయ్య, పుట్టపాక మైలారం వెంకటయ్య, చంద్రశేఖర్, కనక చారి శేఖర్, సార్ల భాస్కర్ ఉప్షం, కమలాకర్ పులిల సాగర్, వజ్ర రాజు, మెరుగు రాజు పరశురాంనాయక్, కొండ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎంపీని అరెస్ట్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వెంకటాపురం

మహిళా రెజ్లర్‌లపై వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై ప్లకార్డు లు పట్టుకొని నిరసన తెలపడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ..దేశ ప్రతిష్ఠను చాటుతున్న మహిళా రేజ్లర్‌లపై బీజేపీ ఎంపీ వికృత చేష్టలకు నిరసనగా పోరాటం చేస్తున్నారన్నారన్నారు. మహిళా పోరాటానికి భారత ప్రజలంతా మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి కట్ల నర్సింహచారీ, హమాలిలు వావిలాల పోషాలు, కొగిల రమేష్, సంద్ర సమ్మయ్య, సంతోష్, భాస్కర్,సంజీవ్, వెంకటేష్, శివ, నర్సింహా రావు, తిరుపతి, బతయ్య,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనలో నాయకులకు అసంతృప్తి

నవతెలంగాణ-వెంకటాపూర్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంత్రి కేటీఆర్ బుధవారం రామప్పను సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం రామప్ప సరస్సులో దశాబ్ది ఉత్సవాలు భాగంగా సాగునీటి దినోత్సవం సందర్భంగా సరస్సులో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంత్రి పూజలు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు మండల నాయకులను జడ్పిటిసి ఎంపీపీని పూజ వద్దకు అనుమతించలేదు. దీంతో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులకు కొద్దిసేపు వాగ్వాదం ఏర్పడింది. గమనించిన మంత్రి దయాకర్ రావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వాగ్వివాదాన్ని ఆపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తితో వెను తిరిగి వెళ్ళిపోయారు.



డీపీఆర్ఓకు పరాభవం ?

సీఎం కేసీఆర్ తనయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రామప్ప పర్యటన సందర్భంగా ములుగు డిపిఆర్ఓ రఫిక్‌కు పరాభవం ఎదురయింది. కేటీఆర్ పర్యటన కవరేజ్ కోసం వచ్చిన డిపిఆర్ఓ రఫిక్‌ను రామప్ప సరస్సు బోటింగ్ ప్రాంతంలో పోలీసులు నిలిపివేశారు. రామప్ప సరస్సులో గోదారి జలాలు కేటీఆర్ పూజ చేస్తున్న క్రమంలో అట్టి వార్తను కవరేజ్ చేసేందుకు వెళుతున్న డిపిఆర్ఓని అడ్డుకొని పోలీసులు ఇబ్బందులకు గురి చేశారు. పోలిస్ అధికారులకు ఎంత చెప్పినా వినకుండా డిపిఆర్ఓను నెట్టేసే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని మీడియాకు అందించేందుకు వెళుతున్న డిపిఆర్ఓ రఫిక్‌ను పోలీసులు అడ్డుకొని ఇబ్బందులకు గురిచేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దుర్గంపేట వద్ద గల ఎస్ ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కనిష్ట పుత్రిక జాహ్నవి రెడ్డి అంకిత రెడ్డిల రిసెప్షన్‌లో ముఖ్యఅతిథిగా ఐటీపురపాలకశాఖ మంత్రి కేటీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట సహచర మంత్రులు, శాసనస భ్యులు ఎంపీలు ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

చెరువుల పండుగను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు జరిగే చెరువుల పండుగను మండల ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ సూచించారు. చెరువుల పండుగ కార్యక్రమ ఏర్పాట్ల విషయంలో పంచాయతీ కార్యదర్శులకు సామాగ్రిని, సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కూచన ప్రకాష్, పంచాయితీ కార్యదర్శు లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో విశ్వ విద్యాలయాలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పి రాష్ట్ర సదస్సును హైదరాబాద్ లోని జేఎన్టీయూ హెచ్‌లో ఈనెల 8న జరగబో యే రాష్ట్ర సదస్సుని జయప్ర దం చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్ర స దస్సుకి టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రయ్య, ఉస్మాని యా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామచంద్రయ్యలు హాజర వుతున్నారని యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అధిక సంఖ్య లో పాల్గొనాలని రాష్ట్రసదస్సుని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షాక్‌తో వివాహిత యువతి మృతి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండకు నరిగ పూర్ణచందర్ భార్య సుమలత (26) బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైమృతి చెందింది. సుమలత తల్లి కోతి సరోజన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దేవేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రాజుపేటకు చెందిన కోతి సరోజినకు చిన్నకూతురు సుమలతను చింత నెక్కొండ కు చెందిన నరిగే పూర్ణచందర్‌తో గత నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. అయినప్పటినుండి సుమలత, పూర్ణచందర్ నర్సంపేటలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. గత మూడు నెలల క్రితం చింత నెక్కొండలో కొందరు డబుల్ బెడ్‌రూమ్‌ల పక్కన గల ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారని సమాచారంతో పూర్ణచందర్, సుమలత ఇద్దరు కూడా చింతనెక్కొండ గ్రామానికి వచ్చి డబుల్ బెడ్ రూమ్‌ల పక్కన ఒక చిన్న రేకుల షెడ్డు వేసుకొని జీవిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో సుమలత బట్టలు ఇనుప తీగ పైన ఆరవేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

కృష్ణా కాలనీలో సీసీ రోడ్డు కోసం మహిళల ఆందోళన

రోడ్డు వెడల్పు విషయంలో అధికారులు స్పందించాలి

నిత్యం నరకయాతనను అనుభవిస్తున్నామని ఆవేధన



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 4వ డివిజన్ కృష్ణకాలనీ రోడ్ నెంబర్ 1లో సీసీ రోడ్డు వేయాలని స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. గత కొంత కాలంగా కాలనీ రహదారి ఇరుకుగా ఉందని కొంత మంది నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాక్ కాకుండా రోడ్డుపైనే మెట్లు ఏర్పాటు చేయడం, వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల కాలనీ నుంచి రాకపోకలు సాగించడం ప్రాణసంకటంగా మారిందని కాలనీ వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం కార్పోరేషన్ చెత్త వాహనం రావాలన్నా, తాగునీటి సరఫరా చేసే మినరల్ వాటర్ వాహనాలు రావాలన్న ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 4వ డివిజన్ లో కృష్ణకాలనీ రోడ్ నెంబర్ 1లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు 95 మీటర్ల సీసీ రోడ్డు మంజూరైందని సదరు కాంట్రాక్టర్‌గా కాలనీవాసులు కొందరు సహకరించకపోవడం వల్ల సీసీ రోడ్డు వేయడం ఇబ్బందికరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం కృష్ణకాలనీ రోడ్ నెంబర్ 1లో 20 ఫీట్ల రహదారి ఉందని అయితే కొంత మంది కాలనీలో రహదారిని పూర్తిగా ఆక్రమించి రహదారిపైనే మెట్లు ఏర్పాటు చేయడం, వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల రహదారి పూర్తిగా ఇరుకుగా ఉండడంతో సదరు కాంట్రాక్టర్ నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంలో కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని కాలనీవాసులు మనోవేధనకు గురవుతున్నారు. ఇప్పటికైన కార్పోరేషన్ అధికారులు తక్షణమే స్పందించి 4వ డివిజన్ కృష్ణకాలనీ రోడ్ నెంబర్ 1లో సీసీరోడ్డు నిర్మాణంచేపట్టేందుకు సహకరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చెరువు కట్టను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దేవుని చెరువును బుధవారం ఇండస్ట్రీస్ జీయం, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ సందర్శించి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం చెరువులకు పూజలు, కట్ట మైసమ్మకు బోనాల సమర్పణ, అనంతరం రైతులు, ప్రజలతో సహ పంక్తి భోజన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్యక్రమ నిర్వహణకు ముందస్తుగా సందర్శించి పరిశీలించారు. స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ చెరువు కట్ట కిరువైపుల ఉన్న చెట్లను డోజర్‌తో తొలగించారు. చెరువు కట్టపై లెవలింగ్ చేయించారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్ సమీక్షించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-కాజీపేట

పరిసరాల పరిశుభ్రతను ప్ర తి ఒక్కరూ పాటించాలని కోరు తూ జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ 1టి సిటి ఆర్ యూని ట్, వరంగల్ గ్రూపులోని ఎన్‌సీసీ క్యాడెట్లు వడ్డేపల్లి చెరువు వద్ద పునీత్ సాగర్ అభి యాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిట్ నుండి వడ్డేపల్లి చెరువు వరకు ర్యాలీగా వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సమీపంలో నివాసితుల సహకారంతో విద్యార్థులు చెరువు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి డాక్టర్ డి.హరి, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపనపల్లిలో బడిబాట కార్యక్రమం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం 5వ రోజు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నట్లు హెచ్ఎం లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మౌళిక వనరుల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితనోటు పు స్తకాలు, స్కాలర్‌షిప్ మొదలైన పథకాలను వినియోగించుకోవాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పూర్ణచందర్, సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, ఉపాధ్యాయులు శ్రీని వాస్, వాసవి, అబ్దుల్ గఫర్, కుమార స్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్ కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, బోనాల ఉపేంద్ర, జన్ను సరిత తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్

బీడు వారిన భూములను మగాణిగా మలిచిన కేసీఆర్

సాగు నీటి దినోత్సవ వేడుకల్లో బోయినపల్లి, ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ సాగునీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన తెలంగాణ సాగునీటి దినోత్సవంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన మన చెరువులను రాష్ట్రం ఏర్పడగానే గొలుసు కట్టు చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా పూడికతీసి ఎండిపోయిన చెరువులను, అక్రమణదారుల చేత ఆక్రమణకు గురైన చెరువులకు పునర్జీవం పోశారన్నారు. అటు సాగునీరు, ఇటు తాగునీరుకు కొదవలేకుండా చేసిన గొప్ప దార్శినికుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువులను నింపి తెలంగాణలో భూగర్భ జలాలను పెంచి తెలంగాణ ప్రకృతిని పచ్చగామార్చిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు.

రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న కరువును చూసి కవులు కళాకారులు పాడిన పాటలు మీకు తెలుసు. తలాపున పారుతుంది గోదారి... మన చేను మన చెలుక ఎడారి... ఇలాంటి పాటలను మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మహా రాష్ట్రలో పుట్టిన గోదావరినదికి తెలంగాణ ప్రజల కన్నీళ్లు తూడ్వాడానికి కాళేశ్వరుడై కాళేశ్వరం ప్రాజెక్ట్‌కట్టి ప్రజల కన్నీళ్లను శాశ్వతంగా దూరం చేయడానికి గోదావరి నీటిని తెలంగాణ మీద ఎత్తి పోస్తున్న మహానుభావుడు కేసిఆర్ అన్నారు. తెలంగాణ గ్రామగ్రామాన ప్రజలకు కలుషితం కానీ స్వేచ్ఛమైన మంచి నీటిని అందించడానికి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతిగడపకు మంచి నీటిని చేర్చిన అపర భగీరథుడు సీఎం కేసిఆర్ అని వివరించారు.

భూమి చుట్టూ కొలత 40,000 వెయ్యిల కిలో మీటర్లు అదే మిషన్ భగీరథ కోసం వేసిన పైపు లైన్ పొడవు సరాసరి 1.697 లక్షల కిలమీటర్లు అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. కేసీఆర్ వేయించిన పైపులైన్ అలా భూమి చుట్టూ పరిస్తే రెండుసార్లు భూమిని చుట్టి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని అణువణువున చదివిన మహానుభావుడన్నారు. ఇక మన వర్ధన్నపేట నియోజకవర్గంలో సాగు నీటి రంగంలో ఇప్పటి వరకు మిషన్ కాకతీయ నాలుగు విడతలలో 244చెరువులలో చేపట్టిన పనులు 77కోట్ల 47లక్షలు, మినీ ట్యాంక్ బండ్‌ల సుందరికరణకు 18కోట్ల 80లక్షలు, ఆకేరు వాగు, బొందివాగులపై 5చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి 18కోట్ల 50లక్షలు, పర్వతగిరిరిజర్వాయర్, ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులకు రూ. 26కోట్ల95లక్షలు, రూర్బన్ పథకం ద్వారా 2కోట్ల 15లక్షలు, నీటి వనరుల పర్యవేక్షణ అత్యవసర మరమ్మతులకు కేటాయించిన నిధులు 72లక్షల 64వేల రూపాయలు కాగా మొత్తం రూ.144కోట్ల 60లక్షల రూపాయలతో సాగు నీటి రంగంలో అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, బండి రజనీకుమార్, నీటి పారుదలశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి : కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ పరిధిలో ఉన్న ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు. నగర ప్రజలు ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు, వాణిజ్య లైసెన్స్ ఫీజు చెల్లింపుకు గాను మీ-సేవా,ఈ-సేవా కేంద్రాలతో పాటు జీ పే, ఫోన్ పే, అమెజాన్ పేల ద్వారా కూడా ఇంటి వద్ద నుండే నగర ప్రజలు పన్నులు చెల్లించే సౌకర్యం కల్పించ వచ్చు అన్నారు. సకాలంలో పన్నులుచెల్లించి అపరాధ రుసుము నుండి మినహాయింపుఉండవన్నారు. బుధవారం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం పరిధిలోని నక్కలగుట్ట వార్డ్ కార్యాలయాన్ని కమిషనర్ ఆకస్మికంగా సంద ర్శించి రెవెన్యూ అధికారులు సిబ్బందితో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నుల సేకరణపై సమీక్షించి లక్ష్యాల మేరకు సేకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ఎక్సైజ్‌కాలనీ, కనకదుర్గా కాలనీ, రామకృష్ణ కాలనీల్లో కమీషనర్ క్షేత్ర స్థాయిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, బిల్ కలెక్టర్ ఓఎస్ మిషిన్ల ద్వారా సేకరిస్తున్న ఇంటి, నీటిపన్ను, ట్రేడ్‌లైసెన్స్ పన్నుల తీరును పరిశీలించి సాంకేతికంగా ఏమైన ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకుని, సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని బల్దియా ఐటి మేనేజర్‌ను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎక్సైజ్ కాలనీలో మ్యుటేషన్, బైఫర్కేషన్‌కు సంబంధించి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదును నేరుగా ఫిర్యాదుదారుని వద్దకెళ్లి వివరాలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాలనీప్రాంతంలో ఖాళీప్లాట్‌లో పిచ్చి మొక్కలు వెలసి నీరునిలువ ఉండడం వల్ల దోమలు కీటకాల వల్ల ఇబ్బంది కలుగుతున్నదని కాలనీ వాసి కమిషనర్ దృష్టికి తీసుకోరాగా వెంటనే ప్లాట్ యజమానికి నోటీసులు జారీచేయాలని, అదే విధంగా నగరంలో గుర్తించి వారందరికీ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

వడ్డేపల్లి ప్రాంతాలలో ల్యాండ్ రెగ్యులేషన్స్ స్కీం కింద చేస్తున్న సర్వే తీరును కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమర్ధవంతంగా వేగవం తంగా చేయుటకు తగుసూచనలు చేశారు. కమిషనర్ వెంట ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్ అనిస్‌ఉర్‌రషీద్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ జోనా, టీపీఓ సుష్మ తదితరులు ఉన్నారు

కాకతీయుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకం : దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

కాకతీయుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సాగును పండగచేశారని, రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కోటి ఎగరాల మాగాణి కల సహకారమైం దని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాల్లో భాగంగా బుధవారం మయూరీ గార్డెన్స్‌లో నీటిపారుదలశాఖ నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కాకతీయుల స్ఫూర్తితోనే మిషన్ కాకతీయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది, తెలంగాణలో సాగును పండుగ చేసింది సీఎం కేసీఆర్, మిషన్ కాకతీయలో భాగంగా 46వేల చెరువులకు పునరుజ్జీవం అందిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ కోటి ఎకరాల మాగాణీ కలసహకారం అయిందన్నారు. సాగు పండుగ అయిందంటే నీటిపారుదల శాఖే కారణమని, ఉమ్మడి జిల్లా సాగు, తాగునీరు కోరకే దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని,దేవాదుల మూడో స్టేజ్ పనులు దాదాపుపూర్తి కావచ్చాయన్నారు. తెలంగాణ వచ్చాకే దేవాదుల ప్రాజెక్టుకు అధికనిధులు కేటాయించడం జరిగిందని నేడు కాకతీయ కెనాల్‌లో 365 రోజులు నీళ్లు పారుతున్నాయి.ప్రపంచంలోనే అతిపెద్దదైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలేశ్వరం ఉమ్మడి జిల్లాలో ఉండడం వరం అన్నారు.కాళేశ్వరం నీళ్లతో పాకాల, లక్నవరం, ధర్మసాగర్ రిజర్వాయర్లను నింపుతున్నమని, తాగునీటిరంగంలో తెలంగాణ అభివృద్ధిలో స్వర్గీయ విద్యాసాగర్ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, రిటైర్డ్ ఇరిగేషన్ సిఈ వీరయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ ఈఈ భద్రయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ డిఈఈ నర్సయ్య, ఈఈ సీతారాం, డిఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : ఆర్‌జేడీ



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వరంగల్ ఆర్ జె డి సత్యనారాయణరెడ్డి, హనుమకొండ డిఇఓ హైదర్‌హై పిలుపునిచ్చారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జెడ్పీహెచ్ఎస్ పెద్ద పెండ్యాల ఆధ్వర్యంలో నిర్వహించబడిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జెడి వరంగల్ సత్యనారాయణరెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో మనఊరు-మనబడి ద్వారా మౌలిక వసతులు కల్పిస్తుందని 176 స్కూళ్లకు పెయింటింగ్ డ్యూయల్ డిస్కులు ఫర్నిచర్ గ్రంథాలయం డిజిటల్ తరగతుల బోధన మొదలగునవి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు అవే కాకుండా ఏకరూప దుస్తులు ఉచిత పుస్తకాలుఉదయం అల్పాహారం కొరకు రాగిజావ, మధ్యాహ్న భోజనం, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్ మొదలగునవన్ని అందిస్తుందని కాబట్టి ప్రభుత్వం ఇచ్చే ఈ సౌకర్యాలను వినియోగించుకొనుట కొరకు అందరూ బడి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తెలిపారు అదేవిధంగా గుణాత్మక విద్యను అందించుటకై గత సంవత్సరంలో ప్రభుత్వం తొలిమెట్టు అనే కార్యక్రమాన్ని చేపట్టి పిల్లల అభ్యసన స్థాయిలను గణనీయంగా పెంచడం జరిగిందని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉంది అని ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం గత ఏడాది నుంచి ప్రారంభించడం జరిగిందని ద్విభాషా పద్ధతిలో పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలను ఓపెన్ చేయడానికి గ్రామస్తులంతా సహకరిస్తున్నందుకు వారి కి అభినందనలు తెలిపారు ఈ పాఠశాలకు బడి ప్రారంభమయ్యేలోగా ఉపాధ్యాయులను ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ర్యాలీ ఉద్దేశాన్ని కూడా ఈ సందర్భంగా వారు వివరిస్తూ ప్రజల్లో ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలను అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి స్ఫూర్తి నింపడం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ ఎంపీటీసీ సెక్టర్ ఆఫీసర్స్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన కలిగిఉండాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామంలోని ప్రతి ఒక్కరు హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి తెలుసుకోవాలని సేతుప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్, చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్క ర్స్ స్కీం డీఆర్పీ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బుధవారం చైల్డ్ ఫండ్ ఇండియాలింక్ వర్కర్ స్కీన్ ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలోని ప్రజలకు హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేతు పీవో రాజేష్, సి ఎఫ్ ఐ డిఆర్పి జ్యోతి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ హెచ్ఐవీ ఎయిడ్స్ గురించి సమాచారం తెలుసుకుని హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షల్లో పాజిటివ్ వస్తే క్రమంతప్పకుండా జీవితాంతం వరకు ఏఆర్టి మందులను వినియోగించి మంచి ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చునని అన్నారు. నెగిటివ్ వస్తే ప్రతి ఒక్కరు సంపూర్ణ సురక్ష ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానెబోయిన రాజారాం, ప్రాథమిక వైద్య అధికారి ఆచార్య, హెల్త్ సూపర్‌వైజర్ హెప్సీబా, కిషన్, ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సిఎఫ్ఐ సూపర్‌వైజర్ కుమారస్వామి, వీరన్న, కవిత, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరెపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు బుధవారం అన్నప్రాసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు ఆకుకూరలు, కోడిగు డ్డుతో భోజనం, పాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కవిత, ఆయా సుజాత, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



సీపీఐ బహిరంగ జయప్రదం చేయండి



నవతెలంగాణ-నెక్కొండ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ ఆధ్వర్యంలో జూన్ 11న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ కందిక చెన్నకేశవులు కోరారు. జూన్ 11న భద్రాది కొత్తగూడెం జిల్లాలో కార్మిక కర్షక బడుగు బలహీనవర్గాల అణగారిన బతుకుల్లో వెలుగు నింపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న త్యాగాల ఘనత గల సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెవాసులకు పట్టాలుఇవ్వాలని, పోడుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలనేసి ఈదేశంలో అణగారినవర్గాలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నటువంటి నరేంద్ర మోడీని గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతం ఎల్లస్వామి రామచందర్ కనుకుల దేవపాల నీరటి రజిత సింగం వెంకటలక్ష్మి, మైదం యాకయ్య, ముడుసు లక్ష్మీ నరసింహస్వామి, ఎండి.ఫయాజ్, ఎండి రఫీయా, బాదావత్ నరసింహ, సుమన్, వెంకన్న, ముత్యాల శ్రీలత, మెండే ఉమా, గౌరారపు నీలమ్మ, మొగపోతుల సావిత్ర, చెక్క సరిత, కనుకుల సరిత, ముడుసు పద్మ, కొయ్యల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రన్‌వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 12న ఉదయం 6గంటలకు నియోజకవర్గ కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2కె రన్‌వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆవిష్క రించారు. 12న ఉదయం 6గంటలకు నిర్వహించనున్న ఈ 2కె రన్‌లో యువకులు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌గౌడ్, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాకసునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉపాధి కూలికి వెళ్లి వ్యక్తి వడదెబ్బతో మృతి చెందిన సంఘటన దండేపల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళితే దండేపల్లిలో చేపట్టిన ఉపాధిహామీ పనులకు కట్కూరి మొగిలి (55) బుధవారం హాజరై పనులు చేస్తున్న క్రమంలో ఎండతీవ్రతకు అస్వస్థతకు గురై మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడికి భార్య, పిల్లలుఉన్నారు. ఈ సందర్భంగా మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రబిక్షపతి బుధవారం సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనిప్రదేశంలో మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. తాగునీరు, మెడికల్ కిట్లు, వేసవిలో ఓఎస్ఆర్ ప్యాకెట్లు శ్రమశక్తి సంఘాల సభ్యులకు అందించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించా లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుపాక అనిల్‌కుమార్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి ఊటు కూరి రాములు, మర్రి శ్రీనివాస్, శనిగరం రాజకుమార్, కామెర వెంకటరమణ, నిమ్మల మనోహర్, మాలోత్ శంకర్ నాయక్ మరిపెల్లి తిరుమల, గడ్డం రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి : సీఐ

నవతెలంగాణ-మట్టెవాడ

ఈనెల 10న కోర్టులో నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ప్రజలకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకునేందుకు నేషనల్ లోక్‌అదాలత్ మంచి అవకాశం అన్నారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 6నుండి జూన్ 10 వరకు మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా తీసివేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఏజె మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన యాక్సిడెంట్,కొట్టుకున్న, చీటింగ్, చిట్‌ఫండ్, భూతగాదాల, వివాహబంధ, చిన్న చిన్న దొంగతనాలు, అక్రమ రవాణా, పేకాట, లాక్‌డౌన్, ట్రాఫిక్, ఫ్యామిలీ,గుట్కాలపై సంబం ధిత కేసులపై లోక్ అదాలత్‌లో పరిష్కారానికి ఉపయోగకరంగా ఉంటాయని ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

మృతుడి కుటుంబానికి జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని వెంకట్రాంపురం సంగ్యాతండాకు చెందిన ఇస్లావత్ రాంబాబు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బుధవారం మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ బిందునాయక్ వారి ఇంటికి వెళ్ళి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ కసన బోయిన శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు జరుపుల శ్రీనివాస్, వార్డు సభ్యుడు వీరన్న, అజ్మీరా కోటేశ్వర రావు, కేదాసు ప్రవీణ్, బానోత్ మంత్రియా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-కొత్తగూడ



నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోత్తవానిగూడెం గ్రామానికి చెందిన కుంజ బుచ్చమ్మ, కొత్తపెల్లికి చెందిన సిద్ధబోయినవినోద్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాటాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న మా పరిస్థితులను తెలుసుకొని మాకు అండగా నిలిచిన పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి భానోత్ జవహర్ లాల్ నెహ్రూకు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం సమ్మయ్య, పసుల గట్టయ్య, రాజేష్, రాజన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని పెత్తాళ్ళగడ్డ యూత్ ఆధ్వర్యంలో గంగా భవాని జాతర సందర్భంగా నిర్వహించిన మూడు జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా జెడ్పీచైర్మన్ బిందు నాయక్ హాజరై బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ప్రదాత జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు విజేత బంగారుగూడెం జట్టుకు రూ.20016లు, షీల్డ్ అందజేశారు. రెండవ బహుమతి ప్రదాత సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి విజేత పెత్తాళ్ళగడ్డ జట్టుకు రూ.15016లు, షీల్డ్ అందజేశారు. మూడవ బహుమతి ప్రదాత ఎంపీటీసీ జర్పుల కవిత శ్రీనివాస్‌నాయక్ మూడవ విజేత బయ్యారం (రామాలయం) జట్టుకు రూ.10016లు, షీల్డ్ అందజేశారు.నాలుగవ బహుమతి ప్రదాత సొసైటీ డైరెక్టర్ కస్నాబోయిన శ్రీనివాస్ విజేత సంగ్యాతండా జట్టుకు రూ. 8016లు, షీల్డ్ అందజేశారు. అలాగే వ్యక్తి గత ప్రైజ్ విజేతలకు బహుమతి మొత్తం, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జరుపుల కవిత శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ కస్నబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు ఇస్లావత్ వీరన్న, బయ్యారం వీరన్న సార్, బీఆర్ఎస్ నాయకులు బానోత్ మంత్రియ, క్రీడాకారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యలు పరిష్కారంకోసం, విభజన హామీలు అమలు కోసం, సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మొద్దని, ఖాళీ ఉద్యోగుల భర్తీ కోసం, కార్మికుల హక్కులు, చట్టాలు పునరుద్ధరించాలని వివిధ డిమాండ్లతో ఈనెల 11న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లక్షమందితో నిర్వహించే సిపిఐ ప్రజా గర్జన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. బుధవారం మానుకోటలో గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు ప్రజా సమ స్యల పరిష్కారంతోపాటు సీనియర్ సిటిజన్స్ కు కు రైల్వే చార్జి లలో పాతపద్ధతి లో రాయితీ లు ఇవ్వాలని, రాష్ట్రం లో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, ఇత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కోరారు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు, ధరణి పోర్టల్ లో సమస్యలు పరిష్కారం చేయాలని, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు, నిరుద్యోగ యువతకు భృతి చెల్లించాలని, కోరుతూ కొత్తగూడెంలో జరుగుతున్న భారీ బహిరంగసభకు మహబూబాబాద్‌జిల్లా నుండి వేల మంది సీపీఐ శ్రేణులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింత కుంట్ల వెంకన్న, కట్లోజూ పాండు రంగా చారీ, మేక వీరన్న, బానోత్ లింగ్యానాయక్, మాలోత్ రవీందర్, గాదెం శ్యామ్ ప్రసాద్, నక్క నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లక్ష లక్షమంది ప్రజానీకంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ప్రజా గర్జన కార్యక్రమం నిర్వహిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం బహిరంగ సభ గోడపత్రికను స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశంలోని, రాష్ట్రంలోని ప్రజాసమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణకై ,ఈ ప్రజా గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐరాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, మండల నాయకులు మంగళంపల్లి మల్లయ్య ,హమాలీ నాయకుడు వీరన్న, విద్యార్థి నాయకులు బంధు మహేందర్ ,యువజన నాయకులు కోటగిరి ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదలకు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రదశాబ్ది ఉత్సవాల పేరిట వేడుకలు జరిపే నైతిక అర్హత కేసిఆర్ ప్రభుత్వానికి లేదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కేసముద్రం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్స్ నిర్మాణం లేదని, ఇంటికోఉద్యోగం అంటూ ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని, టిఎస్పిఎస్సి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటాడుతుందని ఆరోపించారు. రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఇలా ప్రజలకు ఇచ్చిన అనేక హామీని అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం దశాబ్దిఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు తుపాకుల వెంకన్న ఆలకుంట్ల కొమురయ్య,సైదులు పెంటయ్య,పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



అన్నిరంగాల్లో వెనుక బడివున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలల్లో ప్రత్యేక ఫీజు రాయితీ ఇవ్వాలంటూ ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీ జర్నలిస్టుల ఐక్యవేధిక ప్రతినిధులు గొర్రె చిట్టిబాబు, తేజావత్ రవిలఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డీఈవో రామారావులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నోవ్యయ ప్రయాసాలకోర్చి జర్నలిజాన్నే వత్తిగా నమ్ముకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధిగా ఉంటూ సామాజిక బాధ్యత గా పని చేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వ ఉద్యోగులుకాదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో లక్షలాది రూపాయలు చెల్లించి చదివించే ఆర్థిక స్థోమత లేనందువల్ల ప్రభుత్వం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం నుంచి 70 శాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరం త్వరలో పునః ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరిత గతిన చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారులనును కలిసి వినతిపత్రం సమర్పించినవారిలో జర్నలిస్టుల ఐక్యవేధిక ప్రతినిధులు ఎల్.రామూనాయక్, బి.రాజ్ కుమార్, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ప్రవీణ్‌కుమార్‌నాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని కొమ్మనపల్లి తండాకు చెందిన పాడ్య ప్రవీణ్ కుమార్ నాయక్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా ఉద్యోగాన్ని సాధించాడు. తాజాగా నిర్వహించిన ఎస్-ఎస్‌సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్‌పరీక్షలో ప్రతిభ కనబరిచి మొదటిస్థానంలో నిలిచాడు. రైతు కుటుంబానికి చెందిన ప్రవీణ్‌నాయక్ ప్రస్తుతం కేంద్ర జలశక్తి విభాగంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళూరులోని ఎన్ఐటీలో బీటెక్ పూర్తిచేశాడు. తొలుత సికింద్రాబాద్లోని సిఎస్‌డిలో తొలి ఉద్యోగం సాధించిన ప్రవీణ్ నాయక్ తర్వాత జలశక్తి విభాగంలో ఉద్యోగం సాధించాడు. అనంతరం ఎస్ఎస్సి పరీక్ష రాసి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ఉద్యోగాన్ని సాధించాడు. తండ్రి వెంకన్న సాధారణ రైతు కాగా కుమారున్ని ఎలాగైనా ఉన్నత స్థానంలో నిలపాలని పంటలు పండగా వచ్చిన మొత్తాన్ని సైతం కుమారుడి విద్యాభ్యాసం, పోటీపరీక్షల శిక్షణ నిమిత్తం వెచ్చించాడు.తండ్రి కష్టాన్ని గ్రహించిన కుమారుడు నిరంతర శ్రమతో జాతీయస్థాయి ఉద్యోగాన్ని కైవసం చేసుకోవడం పట్ల కొమ్మనపల్లి తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

కులవత్తిదారుల ఆర్థిక ప్రగతి చర్యలు : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

కులవత్తిదారుల ఆర్థికప్రగతికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఐడిఓసిలోని వీడియోకాన్ఫరెన్స్‌హాల్లోకులవృత్తి దారుల ఆర్థిక ప్రగతికి సంక్షేమం చేపట్టేందుకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి బీసీ సంక్షేమం సెక్రెటరీ బుర్రా వెంకటేశం, వైద్య ఆరోగ్య సెక్రటరీ మహ్మద్ రిజ్వీ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాలు బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొనగా సంగారెడ్డి నుండి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పాల్గొని లబ్ధిదారుల ఎంపిక కొరకు తక్షణ చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిస్తూ ఈనెల 9వ తేదీన ప్రారంభించబోయే కుల వృత్తిదారుల సంక్షేమం పథకానికి లబ్ధిదారులను గుర్తించి నివేదికసమర్పి స్తామన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కులవత్తులపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలను గుర్తించి నివేదిక అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సీఎం ఈనెల 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు సందర్భంగా మంచిర్యాల జిల్లా నుండి కులవృత్తి లబ్దిదారులకు రూ.1లక్ష పథకం ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నాయుబ్రహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, రజకులు వంటి కులవత్తులపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదల ను ఎంపికచేయాలని, 20 వరకు వెనుకబడిన తరగతుల్లో కేవలం కులవృత్తి నమ్ముకుని జీవిస్తున్న అన్నికులాల వారి లబ్దిదారుల ఎంపిక ఆయా నియోజకవర్గ శాసనసభ్యుల సహకారంతో పూర్తిచేయాలన్నారు.

గ్రౌండింగ్ అయిన తర్వాత రెండు సంవత్సరంల పాటు ఆ యూనిట్ వలన జీవనోపాధి కలుగుతున్నట్లు నివేదిక అందించాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈనెల 14వ తేదీ వైద్య ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన డాక్టర్స్ ను ఫార్మసిస్ట్‌ను, ఏఎన్ఎంలను ఆశాలను ప్రశంసా పత్రాలతోనూ మెమెంటోస్తోను సత్కరించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్రంలోని 24 జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్ పథకం ప్రారంభిస్తున్నందున సుమారు 10 నుండి 15 మంది గర్భిణీ స్త్రీల లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అభిలాషఅభినవ్, డేవిడ్, బీసీసంక్షేమ అధికారులు నరసింహస్వామి సహాయ బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అంత్యక్రియల్లో పాడేమోసిన మంత్రి ఎర్రబెల్లి




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారి మడూరు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మూల ఉపాకర్‌రెడ్డి కుమారుడు ఉజ్వల్ రెడ్డి అకాల మరణం చెందగా, బుధవారం యువకుడి అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విలపించారు. మూల ఉపాకర్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపిన మంత్రి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. జరిగిన ఘటన తెలుసుకొను తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ నడిపిస్తూ, అదుపు తప్పి, ప్రమాదవశాత్తు అదే ట్రాక్టర్ పై నుండి పడి, ఆ ట్రాక్టర్ ఉజ్వల్ రెడ్డి పై నుండి పోవడంతో మరణించాడు. ఈ ఘటన పూర్వాపరాలు తెలుసుకొని తీవ్రంగా విలపించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఎదిగిన కొడుకు కళ్ళ ముందే రెప్పపాటులో జరిగిన ప్రమాదంలో తనువు చాలించడం అత్యంత బాధాకరం. ఇలాంటి కడుపు కోత మరెవ్వరికీ రాకూడదు. ఆ తల్లి తండ్రుల కు జరిగిన అన్యాయాన్ని, లోటుని మరెవ్వరూ పూడ్చలేము. వారికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. అన్నారు. వారికి ధైర్యం చెబుతూ, వారి వెంట నడుస్తూ, ఉజ్వల్ పాడే మోసి, ఆ కుటుంబం, నియోజకవర్గ ప్రజల పట్ల తన అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువయ్యేందుకే సుపరిపాలన

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చి పరిపాలనలో సంస్కరణల ద్వారా ప్రజలకు మరింత సేవలందించా లన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఈనెల 10న నిర్వహించే తెలంగాణ సుపరిపాలన దినోత్సవం,11న తెలంగాణ సాహిత్య దినోత్సవం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాల నిర్వహణలపై అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి ఫలితాలు ప్రజలకు అందించాలని గొప్ప ఉద్దేశంతో ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మున్సిపాలిటీలు,మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటి పనితీరు మెరుగుపరచడం సకాలంలో ప్రజలకు అందజేసినందున తెలంగాణ సుపరిపాలన దినోత్సవంఆవశ్యకతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సీరోలు, ఇనుగుర్తి మండలాలుగా ఏర్పడినాయని అంతకుముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలిదశలో జిల్లాలో చిన్నగూడూరు, గంగారం, పెద్దవంగర, దంతాలపల్లి మండలాలు ఏర్పడినట్లు, కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడినట్లు తెలియజేయాలన్నారు. అంతకుముందు కొత్తగా ఏర్పడిన మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేయాలని అధికారులకు చెప్పారు. అదేవిధంగా ఆయా మం డలాలు ఏర్పడిన నాటినుండి చేపట్టిన అభివృద్ధిని కూడా వివరించాలన్నారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నందున కవులను ఎంపిక చేయాలని అందుకు సహిత్యాభిమానుల సహకారంతో అధికారులు కమిటీగా ఏర్పడి కవులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.

కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఐడిఓసిలోని గార్డెన్‌లో నిర్వహించాలన్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని జూన్ 14వ తేదీన నిర్వహిస్తున్నందున నాడు నేడు ప్రగతిని తెలియజేయాలన్నారు వైద్య పరంగా జిల్లా ఎంత పురోగతి చెందినదో వివరించాలన్నారు మెడికల్ కళాశాల నిర్మించుకున్నామని నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని అదేవిధంగా పడకల సంఖ్య పెరగడం అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావడం కెసిఆర్ కిట్ ప్రవేశపెట్టడంతో సాధారణ ప్రసవాలు పెరగడం ప్రభుత్వంపై నమ్మకం పెంచేందుకు వైద్యాధికారులు అత్యధికంగా సేవలందించడం వంటివి వివరించాలన్నారు అదేవిధంగా బస్తీ పల్లె దవఖాన ఆవశ్యకతను వివరించాలన్నారు. సబ్‌సెంటర్ల ఏర్పాటు చేసుకోవడం వైద్యాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లడంలో ఇదొక వినూత్న కార్యక్రమంగా తెలియజెప్పాలన్నారు. 20న నిర్వహించే తెలంగాణ విద్యాదినోత్సవం కార్యక్రమం పై మాట్లాడుతూ బడిబాటలో గుర్తించిన విద్యార్థుల సంఖ్య వివరించాలని, అంగన్వాడి నుండి ప్రైవేట్ పాఠశాలలనుండి ఎంతమంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చారో వివరాలు తెలియ చేయాలన్నారు.

అదేవిధంగా విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు సక్రమంగా అందుతున్నట్లు తెలపాలన్నారు. మన ఊరు మనబడి అభివద్ధి కార్యక్రమంతో జిల్లాలో చేపట్టిన 316 పాఠశాలల పనులు తెలియజేస్తూ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను తెలపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా విద్యాధికారి రామారావు వైద్యశాఖ అధికారి హరీష్ రాజు, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, డిపిఆర్ఓ శ్రీనివాసరావు, దశాబ్దిఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



చిన్ననాగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గుగులోతు లక్ష్మణ్ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని సందర్శించి ఓదార్చినట్లు మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, కేంద్రమాజీ మంత్రి బలరాంనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళినాయక్ తెలిపారు. బుధవారం ఆయన కుటుంబాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి వేర్వేరుగా ప్రగాఢ సానుభూతి తెలియచేతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన ఎంపీటీసీ లక్ష్మణ్ కుటుంబం గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన మృతి ఈ గ్రామానికి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకపోదుల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ మహబూబాబాద జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాధా మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నేతలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు లింగంపెల్లి కుమార్‌రావు సతీమణి లింగంపెల్లి నీలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఆమె కుటుంబ సభ్యులను కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్, పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,నాయకులు గొడుగు బిక్షపతి, ఉప సర్పంచ్ తునుకాలసోమరావు. మనెమ్మ, రాఘవులు,గడ్డం జనార్ధన్, దామెర సదయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వర్ రావు, గడ్డం కుమార్,యాదగిరి, రాములు, విక్రమ్,యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోకల శంకర్, లోకేష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలకేంద్రానికి చెందిన జిల్లా ముత్తయ్య బుధవారం మృతిచెందగా కుటుంబ సభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-గార్ల



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-24 విద్య సంవత్సరానికిగాను అడ్మిషన్ లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ఆర్. గోవిందరావుతెలిపారు. బుధవారం కళాశాల అధ్యాపకులు మండలంలోని పినిరెడ్డిగూడెం, గోపాలపురం, పాతపోచారం, కొత్త పోచారం, కోట్యానాయక్ తండా, ముత్తితండా, సీతంపేట, పెద్ద కిష్టాపురం, ముల్కనూరు, రాంపురం తదితర గ్రామాలలో జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కోరుతూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాణ్యమైన ఉచిత విద్యనందిస్తున్న ప్రభుత్వ కళాశాలల్లో తల్లిదండ్రులు తమ విద్యార్థులను చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బానోత్‌జోగ్య, వేముల రవీందర్, సిహెచ్.సత్యనారాయణ, జి.సోమన్న, టి.నాగేశ్వరరావు, ఎ.ప్రసాద్, డాక్టర్ యూ.శ్రీనివాస్, జి.రాంబాబు, సుజాత తదితరులు ఉన్నారు.

గిరిజన రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-గార్ల



చిన్న బంజర తండాకు చెందిన గిరిజన సాగుదారులు ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్,న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రులు డిమాండ్ చేశారు. మండలంలోని పుల్లూరు పంచాయతీ లోని చిన్నబంజర గ్రామానికి చెందిన గిరిజనులు కొంతమంది తాతలు, ముత్తాతలు కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని టి జి ఎస్ అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ముందు బుధవారం రైతులు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా గిరిజనులు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. పుల్లూరు రెవెన్యూ పరిధిలో దాదాపు 1200 ఎకరాలు సాగు చేస్తున్నటువంటి భూమికి 1100 ఎకరాలుపై చిలుకు పట్టాలు వచ్చాయని, మిగతా 95 ఎకరాలకు అధికారులు నిర్లక్ష్యం వల్ల పట్టాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎన్నో ఏండ్లుగా పట్టాల కోసం ఎదురు చూస్తున్న 95 ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చి, రైతులకు రైతుబంధు, రైతు భీమా వర్తింపచేయాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రాముకు అందజేశారు. ప్రభుత్వం పట్టాలు ఇవ్వని యెడల ప్రభుత్వ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. న్యూడెమోక్రసి పార్టీ నాయకులు సంఘీబావం తెలిపి అందోళనలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు, గిరిజన సంఘాల నాయకులు మాన్య నాయక్, శ్రీను నాయక్, రైతులు హర్యానాయక్ ,సరిలాల్, హరిదాస్ ,వెంకట్రాం ,రాములు, నంద తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ హరీష్‌రాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అందించే ప్రభుత్వ వైద్య సదుపాయాలు సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ హరీష్‌రాజ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 14 న వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఏర్పాట్లకు సంబం ధించి బుధవారం డీఎంహెచ్‌ఓడాక్టర్ హరీష్‌రాజ్ అధ్యక్షతన జిల్లాలోని పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల వైద్యాధికారులు,సూపర్వైజర్‌లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ పిహెచ్‌సిల పరిధి లో ఉన్నటువంటి జనాభాకు వైద్యఆరోగ్యశాఖ వారు నిర్వహించే కార్యక్రమల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించాలని మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు డాక్టర్ అంబరీష,డాక్టర్ మురళీధర్, డాక్టర్ఉమాగౌరీ, డిఐఓ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు, డిప్యూటీ డెమో రాజు, మహేందర్‌రెడ్డి, డిపిఓ రుక్ముద్దీన్, సిహెచ్‌ఓ లు, హెచ్ఇఓలు, సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో సాగునీటి దినోత్సవం లో భాగంగా బుధవారం తొర్రూరు పెద్ద చెరువు వద్ద సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. తెలంగాణ వచ్చాకే సీఎం కేసీఆర్,పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాడని తెలిపారు. నేడు చెరువులు, కుంటలు నిండుకుండలను తలపిస్తున్నాయన్నారు.మండువేసవిలోనూ చెరువులు, కుంటలు జలకళ సంతరించు కుందన్నారు. గతంలో సాగునీరు అందక వర్షాధారంపై పంటలు పండించిన రైతులు అరిగోస పడ్డారని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చిక సాగునీటి చర్యలతో ఏడాదికి రెండు పంటలు దర్జాగా పండిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సాగు నీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయం మరింత పండుగలా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింగారపుకుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేనిశ్రీనివాస్, కౌన్సిలర్ గజానంద్, మున్సిపల్ ఏఈ రంజిత్, నాయకులు గుండాల నరసయ్య, దొంగరి శంకర్, కర్నే నాగరాజు, జంపన్న, రవి, కుర్ర శ్రీనివాస్, భూసాని ఉప్పలయ్య,సీనియర్ అసిస్టెంట్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్, రాజయ్య, పట్టాభి, రాంబాయి,శ్రీకాంత్, మహేందర్ శేఖర్, ప్రశాంత్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోటర్‌సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



బైకు అదుపు తప్పికిందపడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని ఉగ్గంపల్లిశివారులో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ మండలం గడ్డిగూడెంకు చెందిన భూక్య మధు (26) ఉగ్గంపల్లి గ్రామం దేవోజీతండాలోని తన చెల్లెలు ఇంటికి బొడ్రాయి పండుగకు వచ్చాడు. తన స్నేహితుడుని కలుసుకోవడం కోసం ఎల్లంపేట మేట్యతండాకు వెళ్లాడు. కలుసుకొని తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో రోడ్డుపక్కకు అనుమానాస్పదంగా పడి మృతి చెంది ఉన్నాడు. వాహనదారులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో పీహెచ్‌సీకి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తోట యశ్వంత్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం తోట యశ్వంత్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మండల మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, తూళ్ళ ప్రణయ్, సలుగు పూర్ణచందర్, వార్డు సభ్యులు పులి శ్రీనివాస్,హెచ్.అరుణ రవి,నాయకులు గడ్డం అరుణ్ కుమార్,కిషన్ నాయకు,మల్లేష్,మాజీ ఎంపీటీసీ నరేష్,ఆకుల కొమురయ్య తదితరులు ఉన్నారు.

విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖానాపురం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకానికి నిరసనగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో చేపట్టిన ధర్నాలో మండలంలోని దబ్బీర్ పేట గ్రామానికి చెందిన దామెర రాకేష్ మృతిచెందగా బుధవారం జరిగిన సంవత్సరీకము కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాకేశ్ జ్ఞాపకర్థకంగా వారి స్వగ్రామమైన దబ్బీర్ పేట గ్రామంలో ఏర్పాటుచేసిన దామర రాకేష్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ , ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపిటిసి బట్టు శంకర్, సర్పంచ్ బొడ నీలా రాజు, భాష బోయిన ఐలయ్య, భూసారమ అశోక్, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మీనార్ టీ ప్యాలస్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ పబ్లిక్‌గార్డెన్ వెనకాల సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన మీనార్ టీప్యాలస్ షాప్‌ను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మినార్ టీ ప్యాలస్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, పల్లకొండ సతీష్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, టీ ప్యాలస్ నిర్వాహకులు రాంబాబు, సూరి, కోటి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులవృత్తుల వారికి రూ.1లక్ష ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సుబేదారి

బీసీ కులవృత్తుల వారికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందించనున్నారని జిల్లాకలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లాలోని వెనుకబడిన కులాలు, కుల వృత్తులు వారికి లక్ష రూపాయల ఆర్థికసహాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, కుల, చేతివృత్తుల వారు ఆన్‌లైన్ వెబ్సైట్లో జూన్ 20లోపు దరఖా స్తు చేసుకోవాలన్నారు. వయసు 18 నుండి 55 ఏళ్ల ఉండాల న్నారు. గ్రామీణప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతం లో రూ.2లక్షలలోపు ఆదాయం కలిగిన కులవత్తుల వారు అర్హు లున్నారు. కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు , ఆహార భద్రతకార్డు, పాస్‌ఫోటోసైజ్ ఫోటోలు, బ్యాంక్ పాస్ బు క్ జతపరచాలన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలలో భాగంగా నడికూడ మండల కేంద్రంతోపాటు చర్లపల్లి, పులిగిల్ల, ముస్తాలపల్లి, చౌటుప్పర్తి, వరికోల్,రాయపర్తి,నర్సకపల్లి, రామకష్ణాపూర్, కంటత్మకూర్, సర్వాపూర్, కౌకొండ, ధర్మారం గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం 6నెలల పిల్లలకు అంగన్వాడి సూపర్వైజర్స్ రోజారాణి, శ్రీదేవిల ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనార్టీశాఖలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా మైనారిటీల గురుకుల కాజీపేట్ బాలురు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉర్దూ సబ్జెక్ట్‌లో పిజిటి పోస్ట్ ,ఖాజిపేట్ బాలురు జూనియర్ కళాశాలలో జంతుశాస్త్రం సబ్జెక్ట్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా భర్తీచేయుటకు అర్హత కలిగిన హనుమకొండ జిల్లా నివాస అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరనైనదన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు బయోడేటాతోపాటు విద్యార్హతలు నకలు కాపీలు ఈనెల12 సాయంత్రం 4 గంటలలోపు జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, హనుమకొండలో అందజేయాలని వివరాలకు 8074994073 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

ఎండ తీవ్రతకు దారులన్ని నిర్మానుష్యం

నవతెలంగాణ-నల్లబెల్లి

వేసవికాలం ఎండలు రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు మండల కేంద్రంలోని రహదారులు నిర్మాణస్యమై కనిపిస్తున్నాయి. గతకొన్ని రోజులనుంచి 40 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరగడం వల్ల ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యావసరమైతే తప్ప బయటకు రాకూడదని నల్లబెల్లి పీహెచ్‌సీ వైద్య అధికారి ఆచార్య సూచించారు. వడదెబ్బ తగలకుండా టోపీలు, గొడుగులు, తల చుట్టూ కండువాలు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపశమనం కోసం శీతల పానీయాలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలను పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.

సెక్యూరిటీ గార్డులకు మార్కెట్ కమిటీల ద్వారానే వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే సెక్యూరిటీ గార్డులకు మార్కెట్ కమిటీల ద్వారానే నేరుగా వేతనాలు ఇవ్వాలని, ఈపిఫ్, ఈఎస్ఐ చెల్లించాలని జీఓ నెం.21ని 2021 జూన్ 25న గెజిట్ ప్రకటించి కనీసవేతనాలు అమలుచేయించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య కోరారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట, ఇల్లంద యందు మార్కెట్ చైర్మన్ కమ్మగోనిస్వామిరాయుడుకి, మార్కెట్ కార్యదర్శి పోలేపాక అశోక్‌లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ టీఏఎంసీ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ (సీఐటియూ)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి పోరాటంలో భాగంగా వినతిపత్రాలు సమర్పించాము అన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్, కార్యదర్శి సమస్యలను మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ అ లీ, రాష్ట్రకమిటీ సభ్యులు రాజు (జిల్లా కమిటీ సభ్యులు), నరేష్ (జిల్లా మాజీ కార్యదర్శి), నర్సోజీ (అధ్యక్షులు, వర్ధన్నపేట మార్కెట్ యూనియన్), శ్రీనివాస్ (కార్యదర్శి)లు పాల్గొన్నారు.



9న బీసీ కులవృత్తుల వారికి రూ.1లక్ష ఆర్థిక సహాయం

జూన్ 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ
జూన్ 9న ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించాలి
నియోజకవర్గ కేంద్రాల్లో రెండవ విడత గొర్రెల పంపిణీ
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ-సుబేదారి

బీసి కులవత్తులు, చేతి వత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లాంఛనంగా ప్రారంభించాలని రాష్ట్ర బీసిసంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి బిసికుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా సంగారెడ్డి నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగులకమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం బీసి కులవత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు ఆర్థికసహాయం అందించటానికి ఈనెల 9న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంలో లబ్దిదారులకు సహాయం అందించాలన్నారు. బీసీ కుల, చేతి వత్తుల వారు ఆన్‌లైన్లో చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 9న లాంచనంగా ప్రారంభిస్తున్నామని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తరువాత విచారణ చేపట్టి ప్రతి నెలా దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. బీసి కుల, చేతివత్తుల వారికి అందించే ఆర్థిక సహాయంకోసం రెండేళ్ల క్రితం జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం అంగీకరించాలని, కుల,ఆదాయం ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలతో జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 20 వరకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా ఇంచార్జీ మంత్రి ఆమోదం పోందిన తరువాత వెబ్ సైట్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఆ జాబితా వరుసక్రమం ప్రకారం ప్రతినెలా 15లోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందని, స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు.

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బీసీ కుల వత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం ఆర్థికసహాయం రూ.1లక్ష అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ గ్రౌండ్ చేసి సదరు ఫోటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూన్ 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజక వర్గానికి అదనంగా రూ.1లక్ష నిధులు వైద్యశాఖ నుంచి విడుదల చేస్తున్నామన్నారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశాకార్యకర్తలకు అవార్డులు అందించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, ఏఎన్ఎంలకు బీపి యంత్రాలు అందించాలని అన్నారు.

24జిల్లాలలో కెసిఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులను వేడుకలకు ఆహ్వానించాలని, ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటివెలుగు, కేసిఆర్ కిట్ లబ్దిదారులు పాల్గొనేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారదర్శకంగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్నచోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తులు ఆర్థిక సహాయం, అవకాశం ఉన్న చోట కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చెప్పాడతామనీ అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ట్రైని కలెక్టర్ శ్రద్ధాశుక్ల, డిఆర్డిఏ పిడి ఆకవరం శ్రీనివాస్ కుమార్ డిఎండబ్ల్యూఓ మేన శ్రీను, ఎస్సీ సంక్షేమ అభివద్ధి శాఖ అధికారి నిర్మల, డిటిడబ్ల్యూఓ ప్రేమ కళా రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి



నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించి, తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్షా దివాస్ జరపడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగి దశాబ్ది కాలమైందని ఈ సందర్భంగా ప్రభుత్వం పెద్దఎత్తున ఉత్సవాలను జరుపుతుందని, కానీ ప్రజల ఆశ ఆకాంక్ష నెరవేర లేదని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కోటి ఆశలతో విద్యార్థులు యువకులు తెలంగాణ కోసం ఉద్యమించారని అన్నారు. పోడు భూములపై తమకే హక్కులు దక్కుతాయని, ఎస్సీ, ఎస్టీలకు మూడెకల భూమి వస్తుందని, రైతులకు రుణం రద్దు అవుతుందని, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, పెన్షన్స్ అందరికీ వస్తాయని ఆశపడ్డారు కానీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఎక్కడా నెరవేర్చింది లేదని అన్నారు. ధరణి వెబ్సైట్లో అనేక అవకతవకలను వెంటనే సవరించాలని, ఉపా చట్టం రద్దు చేయాలని, దళితులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ నాయకులు పూజలు లచ్చయ్య, పార్టీ టౌన్ కమిటీ నాయకులు ముత్యాల భద్రయ్య, గుర్రం పూర్ణ, చిన్నం రమేష్, జానీ, కష్ణ, అర్జున్, ప్రభాకర్, నారాయణరెడ్డి, రాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు పంటలతో రైతుల పండుగ

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

సాగు నీటి రంగంలో విప్లవాత్మక విజయాన్ని సాధించి 70 యేండ్ల రైతుల కలసాకారం చేశామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బుధవారం పట్టణంలోని రెడ్డిఫంక్షన్‌హాల్‌లో 'సాగునీటి దినోత్సవం' నిర్వహించారు. గెస్టు హౌజ్ నుంచి ప్రధాన రహదారిపై ఎడ్ల బండ్లతో ఊరేగింపుగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సాగునీటి రంగంలో దిగుబడుల వృద్ధి చెందిన విధానం, పూర్తి చేసిన ప్రాజెక్టుల పనితీరు సాధించిన విజయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ స్లైడ్స్ ద్వారా వివరించారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నియోజవవర్గంలో ప్రతీ ఎకరాకు సాగు నీటిని అందించడానికి నాడు ఇరిగేషన్ సర్క్యూట్ రూపొందించి గీసిన ప్రతి గీత వెంటన గోదావరమ్మ పరుగులు పెట్టించామన్నారు. నియోజకవర్గంలో 1.45 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణత ఉండగా ఆనాటీలోనే ప్రాజెక్టులను పూర్తిచేసుకొని 1.31లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీటిని అందించామని తెలిపారు.గతంలో యాసంగి కాలంలో 30వేల ఎకరాలుకూడా సాగుకాని ఈ ప్రాంతంలో లక్షఎకరాల ఆయకట్టు విస్తీర్ణానికి పెంచి చూపించామన్నారు. సాగు నీటి రంగానికి రూ.వెయ్యి కోట్ల నిధులను ఖర్చు చేశామని దాని ఫలితమే ప్రతి రైతు ఇంట ధన ధాన్యం రాసులు విరాజల్లుతున్నాయన్నారు. రామప్ప-పాకాల, రామప్ప-రంగయ చెరువు రెండుఎత్తిపోతల ప్రాజెక్టులతో చెరువులకు పూర్వవైభవం తీసుకొచ్చామన్నారు.

ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఆర్డీవో సీ.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు తుమ్మల వెంకటేశ్వర్లు, సాల్మాన్ రాజ్, డీఈలు, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి రంగంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాగు నీటి రంగంలో దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ప్రారంభోత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవాన్ని ఆటోనగర్ లోని లక్ష్మీ గార్డెన్‌లో కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ ప్రజలకు కేసిఆర్ పాలన ఫలితాలు అందుతున్నాయన్నారు. రూ.525కోట్లతో ఇంటింటికి మిషన్ భగీరథ నీరును అందించడం జరిగిందని, రూ.10 కోట్లతో వడ్డేపల్లి కొత్తపేట గుండు చెరువులను అభివద్ధి పరుచుకుంటున్నామని చెరువుల పునరుద్ధరణ జరుగుతే అన్ని కాలాలలో నీళ్ల సమృద్ధిగా ప్రజలకు అందుతాయని గొప్పఆలోచనతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టి నేడు ఆఫలితాలను సీఎం కేసీఆర్ మనకు అందిస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ నల్లాలను ఒక్కరూపాయికి ఇచ్చిన ఘనమైన చరిత్ర మన ముఖ్యమంత్రిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో చెలువులను రక్షించిభావితరాల కోసం కాపాడడం జరుగుతుందన్నారు. చెరువులు కబ్జా చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని అది తమస్వంత పార్టీ నాయకులు అయినా ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఇన్ని చేసినా కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమిమ్ మసూద్, ఆర్డీవో మహేందర్ కార్పొరేటర్లు దిద్ది కుమారస్వామి భోగి సువర్ణ సురేష్, సురేష్ జోషి, మాజీ కార్పొరేటర్ ఏలుగం సత్యానారాయణ,ఇరిగేషన్‌అధికారులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచు వివాహానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



కట్కూరు గ్రామం వాస్తవ్యులు గడ్డల సత్తెమ్మ బిక్షపతి ఏకైక కుమార్తె ప్రియాంక పేదింటి ఆడపడుచు వివాహానికి బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి బుధవారం 50 కిలోల బియ్యాన్ని కానుకగా అందించారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు కదునూరి పాండు, మహంకాళి శివకుమార్, బిజెపి మహిళా మోర్చా గ్రామ అధ్యక్షురాలు ఏనుగుల రూప, దళిత మోర్చ మహిళా మండల ఉపాధ్యక్షురాలు జంగం మాధవి, దళిత మోర్చా అధ్యక్షులు యనమల్ల పరిచయ ,కార్యదర్శి పొట్టి మధు, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ మృతి పట్ల జర్నలిస్టుల సంతాపం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని బస్సురెడ్డిపల్లి సర్పంచ్ బాలగోని పరశరాములు 15 రోజులుగా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం మరణించారు. ఆయన భౌతిక కాయానికి మండల జర్నలిస్టులు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించి బాధిత కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తేలుకంటి మురళి, గౌరవ అధ్యక్షుడు ముసిని వీరయ్య గౌడ్ర,ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు తెలుకంటి శ్రీనివాస్, రెడ్డబోయిన హరికుమార్,మంచాల సంతోష్ కుమార్,సహాయ కార్యదర్శిలు జంగిలి బీక్షపతి,మల్యాల బాల్ నరసయ్య, సందేల బాలసిద్దులు,కోశాధికారి,గంట తిరుమల్ రెడ్డి,కార్య వర్గ సభ్యులు గర్నేపల్లి కర్ణాకార్,తాటి చెట్టు భాస్కర్, పంబాల మల్లేశం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు.

ములుగు ప్రాంత ప్రజల డిమాండ్లు పరిష్కరించాలి

మంత్రి కేటీఆర్‌కు ములుగు ఎమ్మెల్యే సీతక్క వినతి

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా కేంద్రములో జిల్లా సమీకృత భవన్, పోలీస్ స్టేషన్, జిల్లా గ్రంధాలయం, స్మశాన వాటికతో ఇతర కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను బుదవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క శాలువతో సత్కరించి మా ప్రాంత సమస్యలు పరిశీలించాలని లేఖ అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తలపునే గోదావరి ఉన్న మా ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వని పరిస్థితి ఉందని అన్నారు. తలాపునే గోదావరి ఉన్న తమ ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వని పరిస్థితి ఉందని అనాన్రు. ములుగు ప్రాంతానికి గోదావరి జలాలు అందించే విధంగా మంత్రి కేటీఆర్ దృష్టి సారించాలి అన్నారు. రామప్ప నుండి లక్నవరం వరకు కెనాల్ మంజూరు అయి భూ సేకరణ పూర్తి అయినప్పటికీ పనులు ప్రారంభించలేదని అనాన్రు. గోదావరిలో లిఫ్ట్ ఏర్పాటు చేసి పెద్ద చెరువులు నింపి గోదావరి జలాలు అందించాలన్నారు. ములుగు మండలం కాసిందేవి పేట నుండి సర్వాపూర్ గ్రామం వరకు ఎస్ఆర్ ఎస్పీ కాలువలు పునరుద్ధరించి సాగు నీరు అందించాలని కోరారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరికి పోడు పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారను. ప్రజా పోరాటాల ద్వారానే పోడు పట్టాలు వస్తున్నాయని అన్నారు. మంగపేట మండలం కమలపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ తెరిపించి కార్మి కులను ఆదుకోవాలని అన్నారు. ఈ ఫ్యాక్టరీపై ప్రత్యేకంగా పరోక్షంగా 20వేలమంది ఆధారపడి ఉ న్నారని అఅన్నరు. ఇచ్చి మాట ప్రకారం బిల్ట్‌ను తె రిపించాలన్నారు. ఏటూరునాగారం కేంద్రంగా రెవె న్యూ డివిజన్ చేయాలని అన్నారు. ఏటూరు నాగారం గానీ మంగపేట కేంద్రంగా గానీ ఇంజినీరింగ్ కళా శాల, గోవిందారావు పేట మండలం పస్రా కేంద్రంగా సమ్మక్క సారలమ్మ నర్సింగ్ కలశాల మంజూరు చే యాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం మల్లంపెల్లి ని మండలంగా ప్రకటించాలన్నారు. లక్ష్మి దేవి పేట, రాజు పేట లను మండలాలుగా ప్రకటించాలని కోరు తూ ఉద్యమాలు చేస్తున్నారని, వీటిని కూడా మండ లాలుగా ప్రకటించాలని కోరారు. ములుగుకు కేటా యించిన గిరిజన యూనివర్సిటీ పనులు నేటికీ ప్రా రంభించ లేదన్నారు. గిరిజన యూనివర్సిటీకి భూమి కేటాయించి 4 ఏండ్లు గడుస్తున్న ఇప్పటి వరకు అతి గతి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేయాలని గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ మండలం పాలం పేటలోని రామప్ప దేవాలయం ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందినా అభివృద్ధి పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. వెనుకబడిన మండ లాలు కొత్తగూడ నూతనంగా ఏర్పాటు చేసిన గంగారాం, కన్నాయిగూడెం మండలాలకు విద్య వైద్యం అరకొరగా ఉన్నాయనీ, కొత్త గూడ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలని అన్నారు. కన్నాయి గూడెం, గంగారాం మండలాలలో ఇంటర్ కలశాల లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్,ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



జూలై 1 నుండి నూతన వేతనాలు

సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ-కోల్ బెల్ట్

11వ వేజ్ బోర్డ్ ఒప్పందం ప్రకారం సింగరేణి కార్మికులకు జూలై 1వ తారీఖు నుండి నూతన వేతనాలు అమల్లోకి రానున్నట్టు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బొగ్గు గని కార్మికులకు 11వ వేజ్ బోర్డు ఒప్పందం ప్రకారం నూతన వేతనం జూలై 1 నుండి అమల్లోకి వస్తా యని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి హామీ ఇచ్చినట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు తనకు ఫోన్ ద్వారా విషయము తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన సమావేశంలో హెచ్ఎం ఎస్, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, సిఐటియు, ఏఐటీయూసీ ప్రముఖ నాయకులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో న్యూఢిల్లీలో సమావేశమైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా జులై 1 నుండి బొగ్గు గని కార్మికుల కు 11వ వేజ్ బోర్డు కొత్త పే స్కేల్ ప్రయోజనం ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డీపీఈ నుండి19శాతం ఎంజిబి సంబంధించి కేంద్ర మంత్రి ఈ విషయాన్ని నేడు స్వయంగా చర్చిస్తామని తెలిపారని,వేజ్ బోర్డు తోపాటు మెడికల్ అన్ ఫిట్, మహిళలకు విఆర్ఎస్, 2017 జనవరి 1 నుంచి గ్రాట్యూటీ చెల్లింపు అంశాన్ని బొగ్గు శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తారని అన్నారు. 9.4.0 నీ ఏక రీతిగా అమలు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు నాయకులు డిమాండ్ చేశారని తెలిపారు. మంత్రి 9.4.0 గురించి కోల్ ఇండియా చైర్మన్ నుండి సమాచారం తీసుకోగా ఈ అంశంపై ఇప్పటికే కమిటీలు వేసామని నివేదిక అందిన తర్వాత అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మన్ కేంద్రమంత్రికి తెలిపారని అన్నారు. ఆయా మూడు అంశాలకు సంబంధించి సమావేశానికి పిలవాలని బొగ్గు శాఖ మంత్రి కోల్ ఇండియా చైర్మన్‌కు సూచించారని వివరించారు. హెచ్ఎంఎస్ నుండి నాతులాల్ పాండే, ఐఎన్టీయూసీ నుండి ఎస్కు జామ, బిఎంఎస్ నుండి సుధీర్ ఖర్గే, సీఐటీయు నుండి డిడి రామానందం, ఏఐటియుసి హరిద్వార్ సింగ్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దావూద్

నవతెలంగాణ-ఏటురునాగారం ఐటీడీఏ

ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నిల బెట్టు కోకకోవడం ఒక తప్పైతే ముందస్తు అరెస్టులు చేసి మరొ తప్పు చేస్తున్నారని,అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఎండి దావూద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండా ముందస్తుగా సీపీఐ(ఎం) పార్టీ నాయకులను అరెస్టు చేశారు. సుమారు మధ్యాహ్నం రెండు గంటల సమయానికి వారిని బయటకు పంపించారు. ఈ సందర్భంగా దావూద్ విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అయినా గతంలో కాంగ్రెస్ అయినా కేంద్రంలో బిజెపి అయినా పాలక పార్టీలు ఏవైనా ఒక్క తానుముక్కలేనని దుయ్యబట్టారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతుల్ని పట్టించుకున్న సందర్భాలు లేవన్నారు. యాసంగి వరి కోతలై సుమారు రెండు నెలలు కావస్తున్నా ఎక్కడి ధాన్యం అక్కడే కల్లాల్లో మూలుగుతున్నాయని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు మొరపెట్టుకున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వారి బాధలు విన్నవించుకుందామంటే ముందస్తు అరెస్టు చేసి రైతు ఉద్యమాలు నీరుగారుస్తున్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని దావుద్ తెలిపారు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

నవతెలంగాణ-మంగపేట

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిల్ల సురేష్, మహాజన సోషలిస్టు మండల కన్వీనర్ మల్లేష్లు అన్నారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా వారిని పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నాటి ప్రభుత్వాలు ప్రజా ఉద్యమకారులను అరెస్టులు చేస్తే ప్రత్యేక తెలంగాణ వచ్చేదా అని నిలదీశారు. పాలకులు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఉద్యమకారులను అక్రమ అరెస్టులు చేస్తే ప్రజలు క్షమించరని వారన్నారు. ప్రభుత్వ దమననీతిని ఖండిస్తున్నామని తెలిపారు.

అరెస్ట్‌లతో ఉద్యమాలు ఆపలేరు

నవతెలంగాణ-వెంకటాపురం

అరెస్టులు చేసి ప్రజాసమస్యలపై చేపట్టే ఉద్యమాలు ఆపలేరని సీపీఐ జిల్లా సమితి అధ్యక్షులు తోట మల్లికార్జున రావు ఎద్దేవా చేశారు.బుధవారం తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ ములుగు పర్యటన దశ్య ప్రతిపక్ష పార్టీ లైన సీపీఐ(ఎం) కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ ,ఆదివాసీ సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం హేమమైన చర్య అన్నారు. ఏజన్సీలో ప్రజల కష్టాలను, వారి సమస్యలనుమంత్రి దష్టికి తీసుకెళ్లకుండా ఆపడం విడ్డురంగా ఉందని పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు.బీజేపీ నాయకులు రఘురాం,నా నాజీ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, నాయకులు చిట్టెం ఆదినారాయణ, పల్నాటి ప్రకాష్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

జూన్ 10వ తేదీన కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని ఎస్ ఐ ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకునేందుకు ఈ అవకాశంను వినియోగించుకోవాలన్నారు. .రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 10 వరకు సంబంధిత పోలిస్‌స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయిస్తామన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైనవి పరిష్కరించుకోవచ్చని అన్నారు. అక్రమ రవాణా (ఇసుక,మట్టి,కట్టెలు, మద్యం మరియు ఇతరములు), పేకాట కేసులు., లాక్‌డౌన్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకోవచ్చన్నారు. ఇందుకు ఫిర్యాదుదారుడు , నేరస్తుడు ఇద్దరు వారి ఆధార్ కార్డులని తీసుకుని పోలిస్ స్టేషన్‌కి రావాలని కోరారు.



కాంగ్రెస్, బిజెపి నాయకుల

ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం బ్యారేజ్ వద్ద బుధవారం సాగునంటి ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్, బిజెపి నాయకులను బుధవారం కాలేశ్వరం ఎస్సై లక్ష్మణరావు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ భూములు ఇచ్చిన ఈ ప్రాంత నాయకులను దశాబ్ది ఉత్సవ సందర్భంగా ఈ ప్రాంత రైతులను నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అన్నారం బ్యారేజ్ వల్ల వందల ఎకరాల్లో పంటలు నీట మునిగితే ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా రైతులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ క్రమంలో ఎలా ఉత్సవాలు జరుపుకుంటారని అన్నారు. మాజీ ఎంపీపీ గురు సింగబాబు, కాంగ్రెస్ నాయకులు బీరం బాపురెడ్డి, పరుషమేనా నగేష్ బీజేపీ నాయకులు ఉన్నారు.

ప్రజల జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు..

రాష్ట్ర మహిళా గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర రైతులకు జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ రికార్డు సమయంలో ప్రభుత్వం పూర్తి చేసిందని రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం భూపాలపల్లి లోని అన్నారం బ్యారేజ్ వద్దబుధవారం రాత్రి నిర్వహించిన సాగునీటి వేడుకలలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సాగునీటి రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతి వివరాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వం సాగునీటి రంగంలో చేపట్టిన మిషన్ కాకతీయ, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, చెక్ డాంల నిర్మాణాలను తెలియజేస్తూ రూపొందించిన వీడియోలను వేడుకలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముందుగా సరస్వతి అన్నారం ప్రాజెక్టు ను గౌరవ ముఖ్య అతిథులు వీక్షించారు.మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంత అవసరాలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దార్శనికతతో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నారని, రికార్డ్ సమయంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం లాంటి భారీ ఎత్తుపోతల ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు సృష్టించిన అపోహలు అనుమానాలను పటాపంచలు చేస్తూ నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని, అందుకోసం వారు చేసిన కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు త్రాగునీటి సాగునీటి ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఎండిపోయిన చెరువులు బావులు కాలిపోయే మోటర్లు రైతులు పడిన కష్టాలు చాలా అధికమని అన్నారు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో 13 జిల్లాలకు, 31 నియోజకవర్గాలకు, 121 మండలాలకు, 1638 గ్రామాలకు మీరు సరఫరా చేసే కాలేశ్వరం ప్రాజెక్ట్ ని రికార్డు సమయం లో పూర్తి చేసుకున్నామని అన్నారు.సీఎం కేసీఆర్ సాగునీటి రంగంలో తీసుకున్న చర్యల కారణంగా 2014లో వరి సాగు లో 24 స్థానంలో ఉన్న తెలంగాణ నేడు రెండో స్థానానికి చేరుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ.ఎన్సీ నల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 24 గంటల పాటు ప్రత్యక్షంగా పర్యవేక్షించి రికార్డు సమయంలో వేగవంతంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రజలకు ఫలాలు అందించారని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన లేజర్ షో, ప్రముఖ గాయని మంగ్లీ లైవ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,భూపాలపల్లి శాసన సభ సభ్యులు గౌరవ శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి గారు,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి రెడ్డి,భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని, అడిషనల్ కలెక్టర్‌లు దివాకర్, ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ కలెక్టర్ శివ శంకర్ ప్రసాద్,జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











క్యాంటీన్‌లో.....

చల్లటి నీళ్లు కరువు

నెల రోజులుగా పనిచేయని ఫ్రిడ్జ్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని కేటికే-5 గని క్యాంటీన్ లో గత నెల రోజులుగా మంచినీళ్ల ఫ్రిడ్జ్ పనిచేయడం లేదు. వేసవి తాపంతో చల్లటి నీళ్ల కోసం కార్మికులు క్యాంటీన్లో అరిగోస పడుతున్నారు. అసలే ఎండాకాలం విపరీతమైన ఉష్ణోగ్రతలు పెరగడంతో చల్లటి నీళ్ల అవసరమైన తరుణంలో కార్మికులకు క్యాంటీన్లో టిఫిన్, భోజనం చేసిన అనంతరం కనీసం చల్లని మంచినీళ్లు అందించలేని దుస్థితిలో యాజమాన్యం ఉందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల పట్ల యాజమాన్యానికి ఉన్న బాధ్యత ఈ విషయం తోనే అర్థమవుతుందని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా క్యాంటీన్లో చల్లని తాగునీళ్లు అందించే ఫ్రిడ్జ్ పనిచేయకపోయినా యాజమాన్యం దష్టి సారించకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి పరాకాష్ట. ఇకనైనా యాజమాన్యం వెంటనే స్పందించి ఫ్రిడ్జ్ ను అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుకుంటున్నారు..

ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలను చైతన్యం చేసేందుకే నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ పార్టీ శ్రేణుల ను, ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని తీగారం, హరిజన కాలనీ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతనికి కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఇన్చార్జి కమ్మగాని నాగన్న గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్యలతో కలిసి ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆత్మీయ సమ్మేళనాలకు తండోప తండాలుగా ప్రజలు తరలి వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తలపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పోగు రాజేశ్వరి శ్రీనివాస్, బుర్క కుమారస్వామి, ఎంపీటీసీ బెల్లీ సోమయ్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల కొమరయ్య, అల్లంనేని రమేష్ రావు, ఉప సర్పంచ్ లు వల్లెపు రవి, మొగుళ్ళ కుమార్ గౌడ్, హరిజన కాలనీ ఇన్చార్జి గాదపాక శ్రీనివాస్, నాయకులు బాలగాని ఆగయ్య గౌడ్, రేగుల సోమయ్య, సంఘీ పరశురాములు, ఆరూరి పరశురాములు, పోగు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.